# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



16లో...

**జిల్లా కలెక్టర్లు సిహెచ్.శివలింగయ్య,**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, డీసీపీలు, ఉన్నతాధికారులతో శనివారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూర్య(సీతక్క)లతో కలిసి హన్మకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈసందర్భంగా జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి, యశస్విని‌రెడ్డి తదితరన అంశాలపై మాట్లాడారు. ఈసందర్భంగా నీటిపారుదల


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 21, జనవరి 2024 | 16 పేజీలు


# ఓరుగల్లు 'సమాగ్రాభివృద్ధే....

# ప్రభుత్వ ధ్యేయం

16 పేజీలో



ఓరుగల్లు ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





మంత్రులు దనసరి సీతక్క కొండా సురేఖ

- సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలను అమలు పరుస్తాం... ప్రజాపరిపాలన కొనసాగుతుంది
- మేడారం జాతర కోసం 75 కోట్ల నిధుల కేటాయింపు
- మరో 35 కోట్ల నిధులను విడుదల చేస్తాం
- గత ప్రభుత్వం ఆక్రమించిన భూములను పేదలకు పంచుతాం
- ఇందిరమ్మ రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం ఓరుగల్లు ఇంచార్జి మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
ఓరుగల్లు జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని పారదర్శక ప్రజాపాలన అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి, ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూమాబాద్, ములుగు, జయశంకర్ జిల్లాల పరిధిలోని 12 నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులతో సమీక్షా సమావేశాన్ని పొంగులేటి నిర్వహించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, కూడా, సీడబ్ల్యూఎంసీ, నేషనల్ హైవేస్, ఐటీడీఏ హౌజింగ్, పోలీస్, ఫారెస్ట్ దేవాదాయ శాఖల పనితీరు గతంలో చేపట్టిన పనులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వచ్చేది వేసవి కాలం కాబట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలో ఏ స్టేజిలో ఉన్నా వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఫిబ్రవరిలో మేడారంలో జరుగు సమ్మక్క, సార్క జాతర ఉన్న నేపథ్యంలో ఈ నెల



# బడిలో మోగిన....

# ఎన్నికల గంట


2 పేజీలో...

ఎట్టకేలకు ఎస్ఎంసీ ఎన్నికలు మార్గదర్శకాలు

జారీ చేసిన ప్రభుత్వం ఈనెల 29న నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ

**ప్రభాతవార్త, వరంగల్ :**
సర్కారు పాఠశాలల్లో తల్లిదండ్రులను భాగస్వాములను చేసి అభివృద్ధి, పర్యవేక్షణ, విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ) ఏర్పాటు చేసింది. ఈ ఎస్ఎంసీ ఎన్నికలకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ల విరామం తరువాత ముందడుగు పడింది. ఎన్నికల నిర్వ హణకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లను ప్రారంభి ంచింది. గతంలో 2019 డిసెంబర్‌లో సంబంధిత ఎన్ని కలు జరిగాయి. రెండేళ్లకు కమి టీల గడువు ముగి సినా.. ఇనాళ్లు...

వివరాలు 2 లో..



# కాళోజి కళాక్షేత్ర పనులను వేగవంతంగా...

# పూర్తి చేయండి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



16 పేజీలో...

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
కాళోజి కళాక్షేత్ర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలో నిర్మిస్తున్న కాళోజి కళాక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే శనివారం సాయంత్రం పరిశీలించారు. కళాక్షేత్రంలో నిర్మిస్తున్న ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియంను మంత్రులను పరిశీలించారు. నిర్మాణ పనులను కూడా ఇతర అధికారులు, మంత్రులకు వివరించారు. కాళోజి కళాక్షేత్రానికి సంబంధించిన మ్యాప్‌ను మంత్రులు పరిశీలించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ

# బడిలో మోగిన 'ఎన్నికల' గంట

**మొదటి పేజి తరువాయి :**

ఇనాళ్లు పొడిగిస్తూ వచ్చారు. ఫలితంగా పాఠశాల అభివృద్ధి, పర్య వేక్షణపై ప్రభావం చూపింది. అంతిమంగా కమిటీల ఎన్నికల షెడ్యూలు, మార్గదర్శకాలు జారీ కావడంతో సభ్యుల, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. వరంగల్ జిల్లాలో 757 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించ నున్నారు.

**24న ఓటర్ల జాబితా..**

ఎన్నికలు నిర్వహించేందుకు ఈనెల 20వ తేదీన పాఠశాల హెచ్ఎంలు ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఓటరు జాబితాపై ప్రకటన జారీ అవుతుంది. నోటీస్ బోర్డులో తల్లిదండ్రుల జాబితా ప్రదర్శిస్తారు. 29న ఎన్నికలు నిర్వహిస్తారు. అదేరోజు సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. జిల్లాలో జడ్పీ ఉన్నత, ప్రభుత్వ, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తారు. కనీసం 50 శాతం మేర తల్లిదండ్రులు ఎన్నికలు నిర్వహించే సమావేశానికి హాజరుకావాలి. చేతులెత్తే పద్ధతి లేదా వాయిస్ ఓట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తారు.

**తరగతికి ముగ్గురు చొప్పున**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో తరగతికి ముగ్గురు చొప్పున ఐదు తరగతులకు 15 మంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడు తరగతులకు 21, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతులకు కలిపి 9 మంది సభ్యులను ఎన్ను కుంటారు. కౌన్సిలర్, సర్పంచ్, అంగన్ వాడీ టీచర్, మహిళా సంఘాల సభ్యురాలు, కో ఆప్టెడ్ సభ్యులుగా పూర్వ విద్యార్థి, విద్యావేత్తను నియమించుకుంటారు. ఇందులో 60 నంచి 70 శాతం మహిళలను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

**ప్రధాన ఉద్దేశం,, పాఠశాల హెచ్ఎంలు ప్రతి రెండు నెలలకోసారి ఎస్ఎంసీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయాలి.**

ఎస్ఎంసీలు పాఠశాలల అభివృద్ధిలో ప్రత్యేకత కనబర్చాలి. సూచనలు సలహాలివ్వడంతో పాటు పాఠశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలి. విద్యాప్రగతి, వివిధ కార్యక్రమాలపై సమీక్షించాలి. పిల్లల నమోదు సంఖ్య పెంచడం, హాజరును మెరుగుపర్చడంలో భాగస్వాములు కావాలి. 6 నుంచి 14 ఏళ్ల వయస్సు కలిగిన బడిఈడు విద్యా ర్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, గ్రామ విద్యా రిజిస్టర్ నిర్వహణ చేయాలి. మధ్యాహ్న భోజన పథకం పర్య వేక్షించాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యా ర్థుల ఆరోగ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలి. పాఠశాలకు కేటాయించిన నిధుల వినియోగం, ఖర్చులపై సమీక్షించాలి.

**ప్రణాళిక రూపొందించాం : డి.వాసంతి, డీఈఓ వరంగల్**

ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాం. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొని విజయవంతంగా కమిటీని ఎన్నుకోవాలి. పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

**ఎన్నికలు నిర్వహించే మొత్తం పాఠశాలలు : 757**

**ఇందులో ప్రభుత్వ యాజమాన్యాలు: 663**

**గురుకులాలు : 61**

**ఎయిడెడ్ : 33**

# ప్రధాన రహదారిపైన పడుకొని నిరసన వ్యక్తం చేసిన రైతులు

**-పాలెం వాగు ప్రాజెక్టు అధికారి తీరుపైన ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్**

**-సాగు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను నిలదీత**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు**



*వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త :*

వందల ఎకరాల్లో వేసిన పంటలు నీళ్లు లేక ఎండి పోతున్నాయని సంబంధిత ఏఈ, డీఈలను గిరిజన రైతులు ఎన్ని సార్లు వేడుకున్న



ఫలితం లేక రైతులు రోడ్డు ఎక్కి ధర్నా చేయాల్సి వచ్చిందని సర్పంచ్ నర్సింహా మూర్తి అన్నారు. శనివారం బర్లగూడెం పంచాయతీ రైతులు సాగు నీళ్లు ఇవ్వాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రెండు గంటల పాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహా మూర్తి, ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మాట్లాడుతూ.. ఆదివాసీ రైతులు కాబట్టే అధికారులు సాగు నీళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వారు తెలిపారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మధ్యతరహా ప్రాజెక్ట్ నీళ్లు అన్ని వృధాగా గోదావరిలో కలుస్తున్నాయని ఆరోపణలు చేశారు. చిన్న గంగారం దగ్గర అనేకసార్లు కాలువ తెగితే అధికారులు పట్టించుకోలేదని అన్నారు. రైతులు చేసేది ఏమిలేక దిక్కుతోచని స్థితిలో తమ సొంత డబ్బులు పెట్టుకొని పలుమార్లు కాలువ నిర్మాణం చేసుకున్నారని తెలియజేశారు. గత కొన్నేళ్లుగా ప్రధాన కాలువ నిర్వహణ పనులు అధికారులు చేపట్టక పోవడంతో రామవరం చిరుతపల్లి దగ్గర అధికంగా మట్టి పూడిక వచ్చి దిగువ ప్రాంతంలో ఉన్న రైతులు సాగు నీళ్లు రావడం లేదని అన్నారు. రైతులు పలుమార్లు సహాయ కార్య నిర్వాహక అధికారి బైరి కార్తీక్ని పూడిక తీయించమని కోరితే మీ సొంత డబ్బులు పెట్టుకొని పూడిక తీపించు కోమని చెప్తున్నారని పేద రైతులు వాపోతున్నారని అన్నారు. అప్పు చేసి జేసీబీ సహాయంతో కొంతమేరకు పూడిక తీపించుకున్నట్లు తెలిపారు. ఇంకా రెండు వందల మీటర్లు మట్టి పూడిక వచ్చిందని అది తొలిగిస్తే నీళ్లు వస్తాయని ప్రాజెక్ట్ అధికారి చెప్తే పట్టించుకోవడం లేదని అన్నారు. వేసిన పంటలన్ని నీళ్లు లేక ఎండి పోతున్నాయని, సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కే దుస్థితి తీసుకొచ్చారని అధికారులు తీరుపైన వారు మండిపడ్డారు. వానాకాలం 4700 ఎకరాలకు, యాసంగిలో 2200 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నట్టు అధికారులు తప్పుడు లెక్కలు చూపుతూ ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎండి పోతున్న పంటలకు తక్షణమే నీళ్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. రెండు గంటల వ్యవధిలో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఎస్ఐ తిరుపతి రావు, ఎంపీడీఓ అడ్డురి బాబు అక్కడికి చేరుకొని ఆందోళన కారులను విరమించాలని కోరారు. కానీ రైతులు సంబంధిత అధికారి వచ్చి నీళ్లు ఇస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని రోడ్డు మీదే పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. దీనితో ప్రాజెక్ట్ ఏఈ భైరి కార్తీక్ రైతుల దగ్గరికి వచ్చారు. పూడిక తీసి, నీళ్లు ఇవ్వమంటే ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ఆయన్ని ప్రశ్నించగా, ఇందుకు బదులుగా సహాయ కార్యనిర్వాహణ అధికారి బైరి కార్తీక్ తన చేతిలో ఏమి లేదని బదులు ఇచ్చారు. ప్రాజెక్ట్ నిర్వహణ కోసం కొంత నిధి కేటాయిస్తారని, అందులో నుండి అత్యవసర విధానంలో కొంత ఖర్చు చేసి నీళ్లు ఇవ్వమని కోరినప్పటికీ ప్రాజెక్ట్ అధికారి మౌనం వహించారు. అధికారి తీరుపైన రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ బాబు, ఎస్ఐ తిరుపతి రావు హామీ మేరకు రైతులు ఆందోళన విరమించారు. ఈ నిరసనలో అట్టం సత్యం, ఇర్ప బాబు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, వాసం నారాయణ, రమేష్, శివ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

*చండూరు రూరల్,20జనవరి,ప్రభాతవార్త:*

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత అన్నారు. శనివారం మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2లో జరిగిన మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఉండాలని అన్నారు. ప్రతి మహిళ స్వతహాగా నిర్ణయాలు తీసుకొనే స్థాయికి సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులు, మహిళలు, కిశోరబాలికలు, అంగన్వాడీ టీచర్ కళ్యాణి, ఆయా మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాంకుమార్

*కాటారం, జనవరి 20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సుందర్రాజ్పేట ప్రాథమిక , జిల్లా పరిషత్ పాఠశాలలను జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా 10విద్యార్థుల సామర్థ్యాలను వారు పరిశీలించారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను సూచించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృత్యాధార భోధన చేపట్టడాన్ని అభినందించారు. విద్యార్థులలో విషయ సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమాధానాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి ఉపాధ్యాయులను అభినందించారు. ఎఫ్ఎల్ఎన్ నిర్వాహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరి వెంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు తిరుమల దేవి, డిసిఇబి సహయ కార్యదర్శి భద్రయ్య, పరీక్షల విభాగం కుసుమ కృష్ణమోహణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన

*మునుగోడు జనవరి 20 ప్రభాతవార్త*

మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ఇండియన్ మెడికల్ రీసెర్ స్ఎన్ఐఎన్ హైద్రా బాద్వారు గ్రామస్థులకు శనివారం సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ గ్రామస్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి డైరెక్టర్ జె.శ్రీనివా సరావు, హుస్సేన్, ప్రీతి, హిమబిందు, లోకేష్, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో 20 హెచ్ఎల్వై 1. అడపిల్లలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

## కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన

*మునుగోడు జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ఇండియన్ మెడికల్ రీసెర్ స్ఎన్ఐఎన్ హైద్రాబాద్వారు గ్రామస్థులకు శనివారం సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ గ్రామస్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి డైరెక్టర్ జె.శ్రీనివా సరావు, హుస్సేన్, ప్రీతి, హిమబిందు, లోకేష్, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో 20 హెచ్ఎల్వై 1. అడపిల్లలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

## అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 20:*

అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా గురుకుల పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్వైజర్ కె.రమాదేవి, గురుకుల ప్రిన్సిపాల్ బి.సంధ్య, అధ్యాపక బృందం, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనచోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ములుగు వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి**

**వెంకటాపూర్ పోలీసు ఎస్సై చల్ల రాజు**



**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :** వాహనచోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ములుగు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా శనివారం వెంకటాపూర్ పోలీసులతో కలిసి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎస్సై మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల నేపథ్యంలో ఈ నెల 15 వ తేదీ నుండి ఫిబ్రవరి 14 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు అన్ని రకాల ధృవ పత్రాలు ఉండాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, సీటు బెల్టు ధరించడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామప్పకు వచ్చే భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి : సీడిపివో



**ఏటూర్నాగారం, జనవరి 20, ప్రభాతవార్త:** ఏటూర్నాగారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు బాలిక సాధికారిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో హేమలత పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని అన్నారు. తల్లిదండ్రులు లింగ బేధం లేకుండా అమ్మాయిలు, అబ్బాయిలను సమానంగా చూడాలని సూచించారు. బాల్యవిహాల వల్ల కలిగే అనర్థాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. సూపర్వైజర్ శ్రీ విద్య, ఫారెస్టు బీట్ ఆఫీసర్ రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయ బృంధం విద్యార్థునిలు పాల్గొన్నారు.

## పిఆర్టియు డైరి ఆవిష్కరణ



**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

పిఆర్టియు 2024 డైరిని ఎంపిపి ఉడుగుల సునిత ప్రవీణ్గౌడ్,తో పాటు ఎంపిడివో విజయ్కుమార్ శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంకు పిఆర్టియు తెలంగాణ శాఖ పెద్దన్న పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ నగేష్కు డైరిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల సుభాష్, ఈశ్వర్, కార్యదర్శి పొగాకు అచ్చయ్య, మల్లయ్య, వెంకటరామ్నర్సయ్య, కృష్ణ, భద్రినాద్, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 22వ తేదిన సెలవు దినంగా ప్రకటించాలి



**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

అయోధ్య రామమందిరంలో బాలరామ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ప్రపంచ దేశాలు ఎదురు చూస్తున్న సందర్భంలో ఈ నెల 22వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం సెలువు దినంగా ప్రకటించాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు తడుక అశోక్గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22 సోమవారం దేశవ్యాప్తంగా అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సెలవు దినంగా ప్రకటిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినం ప్రకటించకపోవడం బాదాకరమన్నారు. ప్రపంచ నలుమూలల నుండి రామమందిర నిర్మాణ తీర్థ ట్రస్టు ద్వారా ప్రతిష్టపన కాబోతున్న బాలరాముని విగ్రహం కోసం ఎదురుచూస్తుంటే ఈ మహోన్నత దినం రోజు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వెంటనే 22వ తేదిన సెలవు దినంగా ప్రకటించి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నర్సంపేటలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా దేవాలయాల శుద్ధి నిర్వహించాలని భారత ప్రధాని మోదీజీ పిలుపునివ్వగా నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 13వ వార్డులో రామాలయంలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం చేపట్టి దేవాలయ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాజాపా పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంబంపాటి ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, రామాంజనేయులు, గూడూరు సందీప్, కోమాండ్ల సప్తగిరి, కందికొండ శ్రీను, కందగట్ల నాగరాజు, కనుక గణేష్, దేవరకొండ నితీష్, మేడిద అభిలాష్, కార్యవర్గ సభ్యులు పూజారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**గెలుపోటములు స్పోర్టివ్గా తీసుకోవాలి**

**జాగృతి జిల్లా అధ్యక్షుడు డా.పోరిక రవీందర్**



**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :** క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మండల స్థాయిలో షటిల్ క్రీడలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డా. రవీందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల అనారోగ్యానికి గురి కాకుండా ఉండవచ్చునని తెలిపారు. క్రీడలతో శారీరకంగా, మానసికంగా దృఢంగా మారవచ్చునని, అందుకే ప్రతి రోజుల ప్రతి ఒక్కరు ఒక గంటపాటు ఏదో ఒక ఆట ఆడాలని ఆయన సూచించారు. నేడు దేశంలో రాష్ట్ర స్థాయిలో ప్రముఖ క్రీడాకారులు ఒకప్పుడు గ్రామీణ ప్రాంతం నుండి ఎదిగినవారేనని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని సహజంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి గెలుపొందిన చిర్ర మహేందర్, దర్శన్లకు రూ. 5016 లు, ద్వితియ బహుమతి గెలుపొందిన వినీల్, రాజేందర్లకు రూ. 3016 లు ఉత్తమ క్రీడాకారుడు సంతోషకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముక్కెర తిరుపతి, చిర్ర సిద్ధు, గంట రాజు, సంతోష్, లక్ష్మణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నీటి సంపులో పడి బాలుడు మృతి



**కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త**

నీటి సంపులో పడి బాలుడు అక్షిత్(4) మృతి చెందిన సంఘటన మండలంలోని వేలుబెల్లి లో శనివారం చోటుచెసుకుంది. తల్లిదండ్రులు కొంపెల్లి యాకయ్య, అనితలు తెలిపినవివారులు ఇలా ఉన్నాయి. తల్లి ఇంటిపనిలో నిమగ్నమై ఉండటంతో ఆబాలుడు గమనించలేదు కొంతసేపటికి బాలుడు కనబడుటలేదని వెతకగా బాలుగు ఇంటివద్ద సంపులో ఉండగా వెటనే బయటకుతీయగా బాలుడు అక్షిత్ మృతి చెందాడని తెలిసి శోకసముద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై నగేష్ తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలపై పోరాడేది డిటిఎఫ్

**కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త**

నిత్యం ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడి తీర్చేదే డిటిఎఫ్(డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్)సంఘం అని మండల అధ్యక్షులు చుంచ పొట్టయ్య అన్నారు. శనివారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల పొగుళ్ళపల్లి లో హెచ్ఎం విష్ణువర్ధన్ చేతుల మీదుగా డిటిఎఫ్ డైరి, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, ఉపాధ్యాక్షులు ఈసాల లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వాసం ప్రభాకర్, ఇ చంద్రయ్య, ఎన్ సుమన్, సుధాకర్, దశరథ్ కుమార్, రమేష్, రాంబాబు, రాజ్కుమార్, కొమురయ్య, ఆనంద్, నర్సయ్య, రవి, రాణి, బేబి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్కుమార్ అన్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి, బందంపల్లి గ్రామాల్లో శనివారం భారత్ వికసిత్ యాత్రపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎంజనధన్ యోజన సురక్ష భీమా జీవన జ్యోతి భీమా, అటల్ పెన్షన్, స్వానిధి యోజన పతకాలను నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, శంకేశి శోభ కమలాకర్, అంకెళ్ల సునిత రవి, డాక్టర్ భరత్కుమార్, పంచాయతీ కార్యదర్శి శశిధర్, తదితరుల పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన తోకల వినయ్రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో నాయకులు కామ శోభన్బాబు, ఒలిగే నర్సింగరావు, డ్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# వరినారుమల్లుకు గడ్డిమందు పిచికారి..!

**-పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి బాధితుడు**



**చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి వెంకన్న రైతుకు చెందిన వరినారు మడులకు అదే గ్రామానికి చెందిన ఏలేటి శ్రీనివాస్ అనే వ్యక్తి గడ్డిమందు పిచికారి చేయడంతో నారుమడులు ఎండిపోయినాయి. ఈమేరకు బాధితుడు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం తనకు ఇదే గ్రామ శివారులో నాలుగన్నర ఎకరాల వరి పొలం ఉందని, రబీ సీజన్‌లో వరిపంట నాటడానికి నారుమడులను సిద్ధం చేసినట్లు చెప్పారు. తమ సమీప బంధువైన ఏలేటి శ్రీనివాస్ అనే వ్యక్తిగత కక్ష్యలను దృష్టిలో పెట్టుకొని రెండురోజుల క్రితం నారుమడులకు గడ్డిమందు పిచికారి చేశాడని ఆరోపించాడు. అది గమనించని రైతు వెంకన్న నాలుగన్నర ఎకరాల కూలీలతో వరినారు వేయించాడు. గడ్డిమందు స్ప్రే చేయడం వలన నాటిన వరినారు పూర్తిగా కుళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంఓ తాము గడ్డివాములను దగ్ధం చేయడం వలన నీళ్ల మిర్చి కళ్లంలోకి వచ్చి మిర్చి పూర్తిగా తడిచిపోయిందని చెప్పారు. ఈనెల 9న విద్యుత్ వైర్లుకోసి వేశాడని, ఇలా పలుమార్లు తమకు నష్టం కలిగిస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేవాడు. గడ్డిమందు పిచికారి చేయడం వల్ల తనకు రూ.1.50లక్షల నష్టం జరిగినట్లు చెప్పాడు, తనపై శాఖ పరంగా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులకు విజ్ఞప్తి చేశాడు.

## కాటారం వార్త

## మండలం మీదుగా కొనసాగిన గండ్ర జ్యోతి తిరుపత పాదయాత్ర



**రేగొండ, జనవరి 20, ప్రభాతవార్త**

లోక కళ్యాణార్థం నిర్మితమైన వెంకటేశ్వర స్వామి ఆలయ ద్వారా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పాడి పంటలతో సుఖసంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని కోరుతూ తిరుమల, తిరుపతి పాదయాత్ర చేపట్టిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాదయాత్ర శనిగవారం రేగొండ మండలంలోని కొత్తపల్లి, బి. బుగులోని జాతర, జగ్గయ్యపేట, గోరికొత్తపల్లి, నిజాంపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సాయిని విజయ-ముత్యం, పిఏఎసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, రేగొండ, గోరికొత్తపల్లి మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, సర్పంచ్‌లు కుసుంబ రంజిత్, కట్ల రాణి-మధుసూదన్, అడప స్వర్ణలత-సుధాకర్, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మైస భిక్షపతి, రాజయ్య, హమీద్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ అందజేత..



**కాళేశ్వరం, జనవరి 20, ప్రభాతవార్త**

కాళేశ్వరంలోని కింది ఓడగూడెంకు చెందిన యువకులకు బిఆర్ఎస్ సీనీయర్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్‌రెడ్డి శనివారం వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నగునూరి రమేష్, నిట్టూరి మహేష్, యువకులు పాల్గొన్నారు.

## అట్టహసంగా చిరుతల రామాయణం ప్రారంభం..

**కాళేశ్వరం, జనవరి 20, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ పరిధిలోని ఇప్పలబోర్ సమీపంలో కట్టెకోలా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం చిరుతల రామాయణంను అట్టాహసంగా ప్రారంభించారు. శనివారం నుండి గురువారం వరకు జరిగే శ్రీ సీతారామ పట్టాభిషేక కార్యక్రమాన్ని మండల, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని చిరుతల రామాయణ బృందం ప్రకటనలో తెలిపారు.

## శ్రీసీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి 50వేల విరాళం



**పర్వతగిరి, జనవరి 20, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కొరకు అలుగునూరి సరోజన-ఎల్లయ్యల కుమారుడు అంజనా కిరాణం యజమాని అలుగునూరి రాజు-అనిత దంపతులు తమ వంతుగా 50116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి పెద్దమొత్తంలో అందించిన వారికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## పొంచి ఉన్న ప్రమాదం

– ప్రధాన రోడ్డుపై నిత్యం గుంపులుగా సంచరిస్తున్న పశువులు

-తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



**పరకాల- ప్రభాతవార్త:**

అది అసలే ప్రధాన రహదారి, దాంతో వాహనాలు వేగంగా ప్రయాణిస్తుంటాయి. అలాంటి రోడ్డుపై ఒక్కసారిగా పక్క నుంచి పశువులు రోడ్డుపైకి రావటంతో వాహనాలను కంట్రోల్ చేయడం డ్రైవర్లకు ఇబ్బందిగా మారటంతో పాటు ప్రమాదాల భారిన పడుతున్నారు. వాటి యజమానులు వాటిని ఇష్టారాజ్యంగా వదిలేయటంతో ఇలాంటి పరిస్థితి ఉందని వాహనదారులు వాపోతున్నారు. వాటిని రోజంతా వెనకాల ఎవరూ లేకుండా వదిలి వేయడంతో అవి బస్టాండ్ కూడలి, వెల్లంపల్లి రోడ్డు, హుజురాబాద్ రోడ్డు, జయథియేటర్ రోడ్లపై తిరుగాడుతున్నాయి. వాటిని తప్పించే క్రమంలో గతంలో కారు, ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరిగాయి. ఇకనైనా పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకొని వాటిని రోడ్లపైకి రాకుండా కట్టడి చేసి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## నూతన భవనంలో మున్సిపల్ కార్యకలాపాలు!


**-రేపటి నుంచి ప్రారంభం**



**పరకాల, జనవరి 20, ప్రభాతవార్త**

నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలో అధికార కార్యకలాపాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నగర పంచాయతీ స్థాయిలో ఉన్నప్పటి నుంచి నిర్మాణ పనులు కొనసాగుతూ వచ్చాయి. భవన నిర్మాణ పూర్తయినప్పటికీ ఒక దశలో ప్రారంభానికి నోచుకోలేదు. దాంతో భవనానికి సంబంధించిన అద్దాలు ద్వంసం అయ్యాయి. తిరిగి దానికి మరమ్మత్తులు చేసి ప్రారంభం ముహుర్తాం ఖరారు చేశారు. దీంతో నూతన భవనంలో అధికారిక కార్మికులు కొనసాగుతున్నాయని పట్టణ ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన కో-ఆప్షన్ సభ్యులు సాదన్‌రెడ్డి



**గణపురం, జనవరి 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును గణపురం మండల గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు పింగిలి సాధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి



**గణపురం, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రం శ్రీనివాస్‌కు చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు శనివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. శ్రీనివాస్‌కు చెందిన పాడి గేదే మేతకోసం చెల్పూర్ శివారులోకి వెళ్లింది, నీటిని తాగేందుకు వెళ్లిన క్రమంలో నిటి గుంతలో ఉన్న విద్యుత్తు మోటార్ ఫెయిల్ అయి పాడి గేదె షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపు ఆదుకోవాలని భాదితుడు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ఎరుకల ఎంపవర్‌మెంట్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం: ఎరుకల ఎంపవర్‌మెంట్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. శనివారం స్థానిక హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఏరుకల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్‌ల ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పందులపై ఆధారపడి జీవిస్తున్న 50వేల ఎరుకల కుటుంబాల కోసం గత ప్రభుత్వం గుర్తించి ఎరుకల ఎంపవర్మెంట్ పథకం ప్రవేశపెట్టి 60 కోట్ల నిధులు కేటాయించింది. అట్టి పథకాన్ని అట్టి నిధులను కొనసాగిస్తూ... ప్రతి మండల పందుల సొసైటీలకు 5 ఎకరాల ప్రభుత్వం భూములు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్‌రెడ్డిని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన నిరుపేద ఆదివాసం ఎరుకల కుటుంబాలకు గుర్తించి బ్యాంకులతో సంబంధం లేకుండా యస్‌టి కార్పొరేషన్ ద్వారా 100 శాతం సబ్సిడీ రుణాలు మంజూరి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, కేతిరి రాజశేఖర్, రాష్ట్ర




ఉపాధ్యక్షులు కోనేటి రాజు, బూనాద్రి రంజిత్, ఓని సదానందం, పల్లకొండ ప్రభాకర్, బిజిలి ప్రశాంత్, మనుపాటి సురేందర్, పులిచేరు రవి, లోకిని చందర్, పల్లకొండ సరోజన మానుపాటి ఎల్లేష్, దుగ్గాల రమేష్, పి.సాంబయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# ఫార్మసీలో డిటెన్షన్ విధానం రద్దుచేయాలని ధర్నా



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఫార్మసీ కళాశాలలో డిటెన్షన్ విధానాన్ని రద్దుచేసి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పరిపాలన ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, ఇతర ఫార్మసీ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి కలపాలి



ప్రభాతవార్త- బాలసముద్రం: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో కలపాలని తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పీ.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్‌ల సమస్యలపై, హక్కుల సాధనకై ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో మొదటిసారిగా పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ముదిరాజ్ బాందవులను ఏకతాటిపై నిలపెట్టడం రాష్ట్రంలో ఏర్పడిన వివిధ ముదిరాజ్ సంఘాలను ఏకతాటిపై తీసుకురావడము. విద్యా, ఉద్యోగ, రాజకీయ సాధికారత సాధించుటకై పల్లె, పల్లెల్లో గడప గడపకు ముదిరాజ్‌లందరిని ఏకం చేయడానికి రాష్ట్ర పర్యాటనను ఉమ్మడి 10 జిల్లాలో పర్యటించుటకు నిర్ణయించారు. అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలో చైతన్య యాత్రలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం బాద్యులు పాల్గొన్నారు.

# బలరాముని ప్రాణ ప్రతిష్ట.. ఇంటింటా దీపాల పండుగ

-మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి జయంత్‌లాల్



పరకాల, జనవరి 20, ప్రభాతవార్త: అయోధ్యలో బల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంట దీపాల పండగ జరుపుకోవాలని మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి జయంతి లాల్ కోరారు.శనివారం ఆయన వార్డు పరిధిలో ప్రతి ఇంటికి జెండాలు, దీపావళి బాణ సంచాలను అందించారు.ప్రతి ఇంటిపై శ్రీరామ జెండా రెపరెపలాడాలని 1116 జనాలను అందించారు.ఈ సందర్భంగా జయంత్ లాల్ మాట్లాడుతూ 500 ఏండ్లకు పైగా భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా శ్రీరామ మందిర నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారన్నారు.ఎన్నో సవాళ్లను అధిగమించి,ఎటువంటి ఆటంకాలు లేకుండా అయోధ్య మహానగరంలో భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకుని,ఈ నెల 22వ బలరాముడు కొలువుదీరాబో తున్నాడన్నారు.ప్రపంచం అంతటా పెద్ద పండుగ చేసుకొంటుందని, దేశంలో రామరాజ్యం సుస్థిరమవ్వబోతుందని హర్షం వ్యక్తం చేశారు. అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం జరిపి విగ్రహ ప్రతిష్టాపనను జరిగే రోజున దేశంలోని ప్రతి ఇంటికి రాముని అక్షింతలు చేరవేయడం జరిగిందని ఈ నెల 22న ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి తమ రామభక్తుని చాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరాటి నరసింహారావు, వెలిశెట్టి రాజేష్, పాలకుర్తి తిరుపతి, మెండు రాజశేఖర్, సూర్య, రాహుల్, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జనవరి 22న సెలవు ఇవ్వాలి



పరకాల, జనవరి 20, ప్రభాతవార్త: అయోధ్యలో జనవరి 22న నిర్వహించే శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ వేడుకల సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కట్లగాని శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.దేశంలో చాలా రాష్ట్రాల్లో ఆ రోజున సెలవు ప్రకటించాయని గుర్తు చేశారు. లు వెల్లేందుకు గాను ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేయూ ఉద్యమకారుడు రంజిత్‌రెడ్డికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త : దశాబ్ద కాలంగా కాంగ్రెస్‌పార్టీ కోసం అలుపెరగని సేవచేసిన రంజిత్‌రెడ్డి కేయూ ఉద్యమకారుడు అధిష్టానం ఆశీస్సులు మెండుగా ఉన్న నేత అని, హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం హన్మకొండ మండల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌నాయకులు వీరమల్ల రంజిత్‌రెడ్డికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి రాబోతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. కష్టకాలంలో పార్టీతో ఎవరూ లేనప్పుడు రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ ఎదుగుదలకోసం తీవ్రంగా శ్రమించాడని, కేయూ వేదికగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో, వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీకోసం నిరంతరం కష్టపడి పొన్నం ప్రభాకర్‌తోపాటు, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్.నాగరాజు గెలుపుకోసం కృషి చేశారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రంజిత్‌రెడ్డికి నామినేటెడ్ పదవి రావాలని పలువురు కార్యకర్తలు కోరుకుంటున్నారు. అధిష్టానం ఆశీస్సులతోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు నాయినిరాజేందర్‌రెడ్డి, కెఆర్.నాగరాజు దీవెనలతో తనకు తప్పకుండా రాష్ట్రస్థాయి పదవి వస్తుందని రంజిత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

# యూనివర్సిటీ గేట్ల ముందు స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త : కేయూ యూనివర్సిటీ మొదటి, రెండవ గేటు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని శనివారం కేయూ ఉద్యోగస్తులు మొదటి గేటు నుంచి రెండవ గేటు వరకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హన్మకొండ ట్రాఫిక్ సీఐ వద్దకు వెళ్లి వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ తేజ, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, సంతోష్, స్వప్న, లక్ష్మీ, ప్రసన్న, రాణి, డాక్టర్ కల్పన, అమరేందర్, దయాకర్, నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ శ్యాం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రణయ్‌కుమార్‌కు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త: కేయూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధకుడు ప్రణయ్‌కుమార్ బీవీకి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ప్రణయ్‌కుమార్ బీవీ సెంటిమెంట్ ఎనాలసిస్ యుసింగ్ లిగ్విస్టిక్, సోషల్ అట్రిబ్యూట్స్ అండ్ డీప్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మర్ టెక్నిక్స్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఎం.సదానందం పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ ప్రణయ్‌కుమార్ బీవీ.ప్రస్తుతం జనగామ శ్రీసుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్నారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# సురక్ష ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కార్యాలయంలో నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రభాతవార్త-సుబేదారి: హన్మకొండ బాలసముద్రంలోని సురక్ష ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ బ్రాంచ్ కార్యాలయంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్స్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించినట్లు



సురక్ష ఇన్ఫ్రా ప్రాజెక్ట్ డైరెక్టర్స్ రాజారత్నం కొల్లూరి, మద్రి వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కష్టమర్లకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలని సురక్ష ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీనియర్ మార్కెటింగ్ అసోసియేట్స్ కుటుంబ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మార్కెటింగ్ అసోసియేట్స్ సభ్యులు జి.గోపి, మహమద్ అలీ, కే.ఆరోగ్యం, ఆర్‌డి స్వామి, జి.వెంకటేష్, రాసకట్ల శ్రీనివాస్, డికెన్,సత్యనారాయణ, గిరీష్, నరేష్ యాదవ్, యాదగిరి, ప్రవీణ్, సహజా రెడ్డి, సుమలత, అడ్మిన్ స్టాఫ్ శరత్, సారిక, సుజాత, శిరీష, దివ్య, సురక్ష ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ స్థలం ఆక్రమణపై విచారణ

**ఆక్రమణపై స్పందించిన జిల్లా కలెక్టర్**

**మల్లూరులో విచారణలో పాల్గొన్న సొసైటీ సభ్యులు**

**మంగపేట జనవరి20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో దిరైతు సేవా సహాకార సంఘానికి చెందిన స్థలాన్ని మల్లూరుకు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఈవిషయాన్ని సంఘం వారు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్థావరి నేత కుమారస్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతుసేవా సహాకార సంఘం చైర్మెన్ తోట రమేష్, సీఇఒ జగన్నాధం, డైరెక్టర్‌లు, మండల ప్రజలు అక్కడకు చేరుకుని పరిస్థితిని వివరించారు.

మల్లూరులో గల శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రధమిక సహాకార పరపతి సంఘం వారు 1983సంవత్సరంలో ఆక సత్యం, చిన్నయ్య గారి నుండి సర్వే నెంబర్9లో 13గుంటల భూమిని మల్లూరు గ్రామంలో కొనుగోలు చేసి 1983లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయి ంచుకుని ఆస్థలంలో సంఘంకు సంబందించిన భవన నిర్మాణం చేయడం జరిగింది. అప్పటి నుండి గ్రామ పంచాయితీ రికార్డుల్లో నమోదు చేశారు. ఇప్పటి వరకు సంఘం పేరు మీదనే ఉంది, శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రాధమిక సహాకార పరపతి సంఘం మల్లూరు విలీన ప్రక్రియలో బాగంగా మంగపేటకు మార్చడం జరిగింది, 2020 సంవత్సరంలో కూడా సంఘానికి సంబంధించిన భవనం ఉంది. ఈభవనం శిధిలావస్థకు చేరడంతో దానిని కూల్చి వేశారు. ఈస్థలంలో భవన శిధిలాలు ఉన్నాయని జనవరి17 ఆక రామక్రిష్ణ, ఆక నరేందర్‌బాబు ఈస్థలాన్ని ఆక్రమించుకున్నారు, ఆస్థలంలో పోల్స్



పాతడంతో ఈవిషయాన్ని తెలుసుకున్న సంఘం చైర్మెన్‌తోట రమేష్, వైస్ చైర్మెన్ స్థలం వద్దకు వెళ్ళి ఆపనులను అడ్డుకున్నారు. ఆదే రోజు ఎస్ఐ, తహశీల్థార్‌కు పిర్యాదు చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టను కలిసి ఈవిషయంపై పిర్యాదు చేయడం జరిగిందని రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్థావరి కుమారస్వామి ఆస్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను విచారణ జరిపారు. వారి వాంగ్మూల ం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు, మల్లూరు, గాంధీనగర్, నర్సింహాసాగర్, కొత్తమల్లూరు, చుంచుపల్లి గ్రామాలకు చెందిన వారు సిబ్బంది హాజరయ్యారు.

# మరమ్మతుకు నోచుకోని మారేడు గొండ చెరువు

**తీవ్ర నష్టాలను చవిచూసిన ఆయకట్టు రైతులు**

**6 నెలలు కావస్తున్న నిధులు మంజూరు కాలేదు**

**వచ్చే ఖరీఫ్ వరకైనా చెరువు మరమ్మతులు జరిగేనా ?**

**రూ.4 కోట్లతో ప్రతిపాదనలు పంపిన ఐబి అధికారులు**

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట శివారులో గల మారేడు గొండ చెరువు మరమ్మతులకు నోచుకోలేదు. గత సంవత్సరం జూలై చివరి వారంలో కురిసిన అతి భారీ వర్షాలకు చెరువు కట్ట మూడు చోట్ల భారీ గండ్లు పడి నీరంత బయటికి పోయింది. చెరువుకు పడిన గండ్ల కారణంగా ఒకే సారి బయటకు వచ్చిన వరద నీరు కారణంగా పొలాలు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయారు. కొంత మంది రైతులు వరినాట్లు వేసుకోగా మరికొంత మంది రైతులు నాటుకు దుక్కులను సిద్ధం చేసుకోగా కురిసిన భారీ వర్షాలకు చెరువు తెగి పోయింది. కనీసం చెరువును తాత్కాలిక మరమ్మతులు చేసెందుక అవకాశం లేకుండా పోవడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు రైతుల పొలాలు బీడులుగా మారాయి. ఐబి అధికారులు యుద్ధ ప్రాతిపదికన కట్ట మరమ్మతులకు రూ. 4 కోట్లతో ఎస్టిమేషన్ అప్పట్లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అయినప్పటికీ నిధులు మంజుకావడంలో తీవ్ర జాప్యం జరుగడం, ఆ తరువాత ఎన్నికల కోడ్ వచ్చి ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వంలోనైనా మారేడు గొండ చెరువు కట్ట మరమ్మతులకు నిధులు మంజూరు వెంటనే మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**రెండు పంటలు నష్టపోయిన రైతులు...**

గత ఆరు నెలల క్రితం మారేడు గొండ చెరువు కట్ట తెగిపోవడంతో ఆయకట్టు రైతులు



తీవ్రస్థాయిలో నష్టపోయారు. వరి నాట్లు కొట్టుకుపోవడం, దుక్కలు కొట్టుకుపోవడం, కాలువలకు గండ్లు పడటం జరిగింది. ఆ భూములను చదును చేసుకునేందుకు సైతం రైతులకు తగిన ఆర్థిక స్తోమత లేదు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్, ఈ సంవత్సరం రబీ సీజన్‌లో వరి నాట్లు వేసుకోక లేదు. దీనితో రెండు పంటలు వరి సాగు చేసుకోలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

# స్వీపర్ల సర్వీసును ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలి

**పీఆర్సీ ప్రకారం రూ. 27 లు జీతం చెల్లించాలి**

**స్వీపర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి పెన్షన్ రూ.10,500 లు ఇవ్వాలి**

**స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిరాజు చంద్రయ్య**



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్నేళ్లుగా స్వీపర్లుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వం వెంటనే రెగులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్కూళ్ల స్వీపర్ల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిరాజు చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో గత 40 సంవత్సరాల నుండి స్వీపర్లుగా అతి తక్కువ వేతనంపై పనిచేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికి అతి తక్కువ వేతనం రూ. 5200 లు పై పనిచేస్తున్నారని, ఎన్నో ప్రభుత్వాలు మారిన స్వీపర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ స్వీపర్లకు టైమ్ స్కేలు ప్రకారం రూ. 19 వేలు చెల్లిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పీఆర్సీ సిఫారసుల ప్రకారం రూ. 27 వేలు చెల్లించాలని ఆయన తెలిపారు. అర్హతను బట్టి స్వీపర్లకు ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలన్నారు. ఏవీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. 10వ పీఆర్సీ ప్రకారం 2014 జూన్ 2 వరకు పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులర్ చేయాలని, లాస్ట్ గ్రేడు పే స్కేలును అమలు చేయాలని చంద్రయ్య డిమాండ్ చేశారు. 61 సంవత్సరం నుండి రిటైర్ అయిన స్వీపర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించి ప్రతి నెల పెన్షన్ రూ. 10500 లు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిరాజు చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**పలువురిపై కేసు నమోదు**



**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :**

గుడుంబా అమ్మకాలను నియంత్రించేందుకు వెంకటాపూర్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని మల్లయ్యపల్లి, చత్రుప్పుల పల్లె, గ్రామాలలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ పాత్రలను ధ్వంసం చేయడంతో పాటు అక్రమంగా గుడుంబా తయారీ చేస్తున్న చత్రుప్పలపల్లికి చెందిన భూక్య జయరాం, మల్లయ్యపల్లికి చెందిన జరుపుల లక్ష్మీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




## రాజుపేటలో సీసీ రోడ్డు ప్రారంభం

**రోడ్డు పనులను ప్రారంభించిన శివయ్య**



**మంగపేట జనవరి20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపల్లి శివప్రసాద్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. మంత్రి సీతక్కతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కాంగ్రేస్ పార్టీ పాలనకు ఇదే నిదర్శన మన్నారు వల్లేపల్లి శివప్రసాద్. మంగపేట మండలంలోని మూరుమూల గ్రామాలకు మంత్రి సీతక్క చొరవతో బస్సు సౌకర్య ం కల్పిస్తున్నారని, అదే విధంగా మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నామన్నారు. త్వరలోనే ఆదివగా అడుగులు పడనున్నట్లు శివప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి, సింగిల్‌విండో డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ, గంటా సునీత రామారావు, పల్లికొండ యాదగిరి, చౌళం వెంకటేశ్వర్లు, తుమ్మూరి రాంరెడ్డి, పొట్టు సమ్మయ్య, చంద్రర్లపాటి శ్రీనివాస్, తుమ్మల ముఖర్జి, ఆలపాటి శ్రీను, అనువుల రాఘవరెడ్డి బొనుగు హన్మంతరావు, పుల్లారావు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

**లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి**

**సమాజహితానికి పాల్పడటం అభినందనీయం**

**ములుగు అటవీ డివిజన్ అధికారి జోగెందర్**

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**



లయన్స్ క్లబ్ సేవలు సమాజహితానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ములుగు జిల్లా అటవీ డివిజన్ అధికారి జోగిందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు లయన్స్ క్లబ్, సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా శనివారం నిర్వహించిన రక్తదాన శిభిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడంతో మరొకరికి ప్రాణ దానం చేసిన వారవుతారని తెలిపారు. రక్తదానం చేయడంతో ప్రజలు ఆరోగ్యంగా తయారవుతారని అందుకే ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ఆయన సూచించారు. ఈ రక్తదాన శిభిరంలో అటవీ శాఖ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. అటవీ డివిజన్ అధికారి జోగెందర్ స్వయంగా రక్తదానం చేసి పలువురిలో స్ఫూర్తి నింపారు. ఈ రక్త దాన శిభిరంలో 90 మంది అటవీశాఖ అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానందపురం క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, ములుగు క్లబ్ ప్రసిడెంట్ డా. పూజారి రఘు, చంచు రమేష్, కొండి సాంబశివ, సానికొమ్ము రవీందర్ రెడ్డి, డా. జగదీశ్వర్, ఉదయ్, బలరాం రెడ్డి, సుబ్బారెడ్డి, డా. ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సుజిత్ కుమార్, సతీష్, భరత్, సంబంధిత శాఖల పీజీ విద్యార్థులు, పారా మెడికల్ సిబ్బంది, ములుగు డివిజన్ అటవీ శాఖ అధికారులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎన్‌సీసీ విద్యార్థులకు మంచి పేరు ఉంది

-ఎన్‌సీసీ కమాండిగ్ ఆఫీసర్ కల్నల్ అజయానంద కందూరి

ఆలేరు, ప్రభాతవార్త :

ఆలేరులో గల జిల్లా ఉన్నత పాఠశాలను శనివారం వరంగల్ 10వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయానంద్ ఖందూరి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులతో అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆలేరు పాఠశాలలో ఎన్‌సీసీ చాలా పేరుపొందిందని, దీనికి ఎన్‌సీసీ అధికారితో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు. రాబోయే కాలంలో కూడా ఈ సహకార భావనతో విద్యార్థులను




ఎన్‌సీసీలో చేరేలా ప్రోత్సహించాలని, తద్వారా పరోక్షంగా దేశ రక్షణలో పాలుపంచుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్‌సీసీలో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని, వారికి ఎన్‌సీసీ ద్వారా పై చదువులతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో కూడా అద్భుతమైన భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎన్‌సీసీ విభాగాన్ని, పాఠశాల మైదానాన్ని, డిజిటల్ తరగతి గదులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌సీసీలో ఎనలేని సేవ చేస్తున్న అధికారి దూడల వెంకటేష్‌ను అభినందించారు. ప్రతి సారి ఈ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఐఐటీలో సీట్లు పొందడం సంతోషమని, అలాగే ఈ సారి కూడా జరగబోయే పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐటీలో సీట్లు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యాంసుందరి, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, మంద సోమరాజు, యోగేశ్వరరావు, హరినాథ్‌రెడ్డి, సాంబశివ, ఖాజా అలీ, నవీన్, రవి, వేణు, విజయలక్ష్మి, కవిత, స్వర్ణలత, లక్ష్మమ్మ, మీరా, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ



మోటకొండూరు ప్రభాతవార్త, జనవరి 20:

మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారుల క్యాలెండర్‌ను గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గీత వృత్తిపై ఆధారపడిన లక్షలాది పేద, వెనకబడిన వృత్తిదారుల సంక్షేమం కొరకు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మిక సంఘాలకు గ్రామ పట్టణాలకు పునాదిగా వన పెంపకం 10 ఎకరాల భూమి కల్లు దుకాణాల ఏర్పాటులకు 200 గజాల స్థలం అందుకు ఆర్థిక సహకారం అందించాలని, చెట్టుపై పడి మరణించిన వారికి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, తాత్కాలికంగా గాయపడిన వారికి 2 లక్షల నష్టపరిహారం పెంచాలని కోరారు. గతంలో సివిల్ అసిస్టెంట్ ధ్రువీకరణ, మెడికల్ బోర్డు పద్ధతిని రద్దు చేయాలని, వివిధ వృత్తిదారులకు లైసెన్స్‌లు సహకార సంఘాలు టీఎప్టీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృత్తిదారులకు పెన్షన్ పెంచాలని, వృత్తిదారులకు మోపెడు వాహనాలు వృత్తి ఆధునీకరణ చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్‌కు 100 కోట్లు కేటాయించాలని, కొత్త గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేష్, తండ రాములు, గడ్డం అంజయ్య, గాదెగాని మాణిక్యం, తాళ్లపల్లి వెంకటయ్య, బొలగాని జహంగీర్, లోడె యాదగిరి, బొల్లెపల్లి సత్తయ్య, సీస మల్లేశం, పోతుల సత్యనారాయణ, వంగాల మల్లేష్, గడ్డం జాంగిర్, గడ్డం శ్రీనివాస్, వంగాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్త 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

-ఆవిష్కరించిన తహసిల్దార్ శాంతి లాల్



మోటకొండూరు, ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం తహసిల్దార్ శాంతి లాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. వార్త పత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలో పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అనేక మంది పేద, బడుగు వర్గాల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందుతుందని కొనియాడారు. వార్త పత్రిక మరిన్ని శిఖరాలు అధిరోహించి దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతుల నరసింహారెడ్డి, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



తుర్కపల్లి, ప్రభాతవార్త ::

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పీటీఎం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టీచ్ ఫర్ చేంజ్ నిర్వాహకులు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను తల్లిదండ్రుల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయురాలు కళ్యాణి, శ్రీలత, రజిత, భానులత, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, ఆంజనేయులు, నరసింహులు, స్వామిదాస్, లక్ష్మి, జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



తుర్కపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికకు అనుమతించింది. కావున పాఠశాల యాజమాన్య కమిటీలో పాల్గొనాలని అనుకుంటే 6వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 23వ తేదీ లోపు పాఠశాలలను సంప్రదించాలని తుర్కపల్లి మండల రాంపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధుప్రకాష్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ .. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు 29వ తేదీ ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాదగిరీషుడి సేవలో సీఎంవో చంద్రశేఖర్‌రెడ్డి



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర సీఎంవో చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చస్వాములు మర్యాదపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ చేశారు.

## మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్ నియామకం

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మాల మహానాడు యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన చిపురి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు మెట్టు హరి శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ .. జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల లతీఫ్, రేకల ఆంధ్రయ, కరుణాకర్, బందల కిష్టయ్య, అల్లే సుధాకర్, అంజయ్య, ఎడ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



అడ్డగూడూరు, ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీవో చంద్రమౌళి సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల స్థాయి గణిత ప్రతాభా పాఠవ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆంగ్ల మాధ్యమంలో కంచనపల్లి కేజీబీవీ విద్యార్థి మౌనిక, అడ్డగూడూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రవీణ్, కీర్తన, తెలుగు మాద్యమంలో చౌళ్ల రామారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కావ్య, మనీషా ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు భూపతి వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు రహిమున్నీసా, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి, రాంగోపాల్, దామోదర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష ఎంతో దోహదం



గుండాల, ప్రభాతవార్త :

విద్యార్థులలోని గణిత ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయడానికి గణిత ప్రతిభా పరీక్ష ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి వీ.పూరిశ్రీధర్ అన్నారు. తెలంగాణ గణిత ఫోరం వారు మండల స్థాయిలో నిర్వహించే గణిత టాలెంట్ టెస్టుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, యాదాద్రి జిల్లా తెలంగాణ గణిత ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీరంగం నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యాస రాజశేఖర్‌రెడ్డి, సుద్దాల గణిత ఉపాధ్యాయులు దుబ్బాక జనార్ధన్‌రెడ్డి, శౌరి, సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో సయ్యద్‌ఫారుక్ సతీమణి సయ్యద్‌ఫరీఫబీ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌యాదవ్, గౌటి సదానందం, మోత్కుపల్లి భిక్షపతి, మోత్కుపల్లి భాస్కర్, బూడిద వెంకటేష్, బూడిద స్వామి, బూడిద రాజు, షేక్ నజీర్, సయ్యద్, యూనిస్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# నో పార్కింగ్

**- ఫుట్‌పాత్‌లపైనే పాగా**
**-పార్కింగ్‌కు స్థలం లేక ఇబ్బందులు**
**-రోడ్లపై ఇష్టానుసారంగా నిలుపుతున్న వాహనాలు**

పరకాల- (ప్రభాతవార్త):

ద్విచక్ర వాహనంపై షాపింగ్‌కు వెళ్లామన్నా... అవసరమైన వస్తువులను ఖరీదు చేయడానికి దుకాణాలకు వెళ్లామన్నా వాహనాన్ని నిలపడానికి స్థలం లేక వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలో పెరిగిన వాహనాలకు తగ్గట్టుగా పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో అవస్థలు పడు తున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పరకాల పట్టణంలో ప్రధాన రహదారుల పక్కన, చౌరస్తాల్లో వాహనాన్ని పార్కింగ్ చేద్దామంటే ముప్పు తిప్పలు పడాల్సి వస్తోంది. రహదారుల మధ్యలో డివైడర్లు, పక్కన తోపుడు బండ్లు సంబంధిత దుకాణదారుల వాహనాలు నిలిపి ఉంచడంతో వినియోగదారుల బండ్లను నిలపడానికి స్థలం లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా బస్టాండ్ చౌరస్తా, జయా థియేటర్ రోడ్డు, వెల్లంపల్లి రోడ్డు, కూరగాయల మార్కెట్ తదితర చౌరస్తాలో సమస్య జఠిలంగా ఉంది. హుజురాబాద్ రోడ్డులో తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు జరుగు తుండటంతో వాహనాన్ని ఉంచడానికి స్థలం దొరకడం లేదు.

**ఈ-చాలానాతో కొత్త సమస్య....**

నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై ఆన్‌లైన్ విధానం ద్వారా జరిమానా విధించడానికి అమల్లోకి వచ్చిన ఈ-చలానా విధానంతో కొత్త సమస్య ఎదురవుతోంది. ప్రధాన రహదారి పక్క వాహనదారులకు ఇబ్బందులు ఎదురుకాకుండా బండి నిలుపుదామంటే స్థలం దొరకడం లేదు. వాహనాన్ని రహదారి పక్కగా ఆపి వెళ్తే ఫోటో తీసి జరిమానా విధిస్తున్నారని వాహనదారులు వాపో తున్నారు. అటు దుకాణాదారులు సైతం వాహనాన్ని నిలపడానికి స్థలం లేకపోతే వినియోగదారులు ఎలా వస్తారని ఆందోళన చెందు తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారుల్లో ఈ సమస్యతో అటు వాహనదారులు, ఇటు దుకాణదారులకు ఇబ్బందులు తప్పడం లేదు



**-రోడ్లపైనే...**

పార్కింగ్ స్థలం లేకపోవడంతో వెల్లంపల్లి రోడ్డు, కూరగాయాల మార్కెట్, బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్లపైనే తోపుడు బండ్లు, వాహనాలను నిలుపుతున్నారు. అప్పటికీ స్థలం సరిపోకపోవడం లేదు. పట్టణంలో ఎక్కడ కూడా ఫుట్‌పాత్‌లు లేకుండా పోయాయి. వాహనదాల సంఖ్య భారీగా పెరగడంతో వాటికి సరిపడా పార్కింగ్ స్థలాన్ని చూపించాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో పాటు ప్రధాన ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకుల ఎదుట వాహనాలను ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారు. ఫలితంగా అటువైపు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

# ముస్త్యాలపల్లి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని దర్గా(ఉర్సు) ఉత్సవాలలో శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి దర్గాకు వచ్చిన ఎమ్మెల్యే రేవూరికి దర్గా పీఠాధి పతులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలు వాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దర్గాను దర్శించుకొని చాదర్ కప్పి పీఠాధిపతులతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సర్వమత సన్నిధిగా పేరొందిన దర్గాను భక్తులు అధిక సంఖ్యలో హాజరవడం సంతోష కరమన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**-ఎమ్మెల్సీ సురభి వాణి**

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):

విద్యార్థులు ఉన్నత విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఎమ్మెల్సీ సురభి వాణి అన్నారు. శనివారం 35 వసంతాల వార్షికోత్సవ శ్రీ రామానంద తీర్థ జూనియర్ కళాశాల కార్యక్రమం మున్సిపల్ యదులాపురం మొగిలి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఎస్ఆర్టి కళాశాల కరస్పాండెంట్ ఎమ్మెల్సీ సురభి వాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణి మాట్లాడుతూ.. విద్యతోనే ఉన్నత శిఖరాల అధిరోహించ వలసినది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలియ జేశారని, వారిని ఆదర్శంగా తీసుకొని వారి బాటలోనే పయని స్తున్నామని, అదే విధంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరో హించాలని ఉద్దేశంతో శ్రీ రామానంద తీర్థ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు వారి సమస్యలను విద్యతోనే పరిష్క రించు



కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషన్ తిరుమల బుచి, చార్టెడ్ అకౌంట్ హుస్సేన్ పాషా, ముల్కనూరు మాజీ సర్పంచ్ కొలుగూరు రాజు, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, అధ్యాపక బృందం, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టడం అందరి బాధ్యత

మరిపెడ,జనవరి20,(ప్రభాతవార్త



మానవ అక్రమ రవాణాను అరికట్టడం మనందరి బాధ్యత అని ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎన్. శిరీష అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో మానవ అక్రమ రవాణాపై డ్వాక్ర మహిళలకు అవగాహన సదస్సును ఝాన్సీ లక్ష్మీబాయి గ్రామైక్య సంఘం సిఎ లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు హాజరైన శిరీష మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకూడదని, చట్టరీత్య నేరం అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హింస లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వేదిం పులు జరిగి నప్పుడు, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అను మానం ఉన్నా టోల్‌ఫ్రీ నెంబర్ 100,1098,1930 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, గ్రామ వర్గ సభ్యురాలు ఎస్‌కె చాందిని, మహిళా టివి సంఘం నాయకురాలు నాగమణి, ఏకమ్మ, వెంకటమ్మ, శ్రీదేవి, లక్ష్మి, మంజుల, మంజుల, భద్రమ్మ, పూలమ్మ, జినక చంద్రమ్మ, గొంగడి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిఖం భూముల ఆక్రమణపై అధికారుల నజర్

**ప్రారంభమైన బావుల పూడ్చివేత ప్రక్రియ**

గూడూరు, జనవరి 20, (ప్రభాతవార్త

మండలంలోని నీటిపారుదలశాఖ ఆధీనంలో ఉన్న చెరువుల శిఖం భూముల ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించారు. ఆక్రమణల వ్యవహారంపై ఆయా చెరువుల ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండడంతో అధికారులు ఆక్రమణలను అడ్డుకునే చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని మర్రిమిట్ట శివారులోని చంద్రునిచెరువు శిఖం భూమిలో అక్రమంగా తీసిన బావిని యంత్రాల సహాయంతో పూడ్చివేసారు. గూడూరు ఉమ్మడి గ్రామపంచాయతి పరిధిలో పెద్ద చెరువులుగా చెప్పుకునే చంద్రుని చెరువు, కోడి చెరువుల పారకం కింద దాదాపు వెయ్యి ఎకరాలు రైతులు సాగు చేసుకుంటున్నారు. కాగా ఇటీవల కొంత



కాలంగా ఈ చెరువులకు చెందిన శిఖం భూములను ఆక్రమించుకుంటూ కొందరు వ్యవసాయ సాగు చేయడమే కాక ఇటీవల బావులు తీయడం కూడా ప్రారంభించారు. దీంతో ఆయకట్టు రైతులు ఈ వ్యవహారంపై అభ్యంతరం చెపుతూ శిఖం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలంటూ తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేసారు. ఈనేపథ్యంలో రెవెన్యూ, ఐబి అధికారులు ఈ రెండు చెరువుల శిఖం భూములను సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత రైతుల కుటుంబాలతో పాటు వారి మద్దతుదారులు అడ్డుకొని బావులు పూడ్చ వద్దని అభ్యర్థించినప్పటికీ అధికారులు పోలీ సుల సహాయం తీసుకొని జెసిబిలతో పూడ్చి వేశారు. ఇదే క్రమంలో కోడిచెరువు శిఖం ఆక్రమణల వ్యవహారానికి సంబంధించి కూడా ఆది వారం నుండి చర్యలకు ఉపక్రమించే దిశగా అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. తహసిల్దార్ అశోక్‌కుమార్, ఆర్ఐ మల్లయ్య, ఐబి డబ్ల్యుఇ మహమూద్‌లు స్వయంగా చెరువు వద్ద ఉండి బావులు పూడ్చించే పనులను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లా డుతూ మండలంలోని ఏ గ్రామంలోనైనా చెరు వుల శిఖం భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. శిఖం భూములు ఆక్రమించడం, బావులు తీయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. పైగా చెరువు శిఖాలలో బావులు తీయడం వల్ల చెరువులు నిండిన తర్వాత మత్స్యకారులకు, ఇతర జీవులకు ప్రమాదాలు ఏర్పడతాయని, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.

# పలు కుటుంబాలను ఎంపి కవిత పరామర్శ

ఇనుగుర్తి, జనవరి 20, (ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిఆర్ఎస్ నాయకులు బైరు భద్రయ్య తల్లి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించి ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉడుత అనిల్ యాదవ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, మీట్యాతండ సర్పంచ్ బానోతు నరేష్, టిఆర్ఎస్ నాయకులు భూక్యా బాలాజీ నాయక్, బైరు పెద్ద సత్తయ్య, మద్దెల సుధాకర్, బైరు పటేల్ కొంరయ్య, బొబ్బల ముత్తయ్య, మునిగంటి కుమార్, లాలు నాయక్, లచ్చు నాయక్, బైరు రవి, రాజిరెడ్డి, శరత్ పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నల్లబెల్లి, జనవరి 20, (ప్రభాతవార్త

రాభోయే పట్టభద్రుల ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల కోసం భారత ఎన్నికల కమీషనర్ ఆదేశం మేరకు గ్రాడ్యుయేట్స్ మార్చి 2020లో డిగ్రీ, డిప్లొమాపైన పట్టబద్దులై ఉండాలని సూచించినట్లు ఆయన తెలిపారు. తమ తమ ఓటు హక్కును వినియో గించు కోవాలని ఆయన కోరారు. పట్ట బద్దులందరు ఎమ్మెల్సీ గ్రాడ్యు యేట్స్ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీలోపు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు సైతం ఉందని డిగ్రీ పూర్తయిన డిప్లమా పూర్తి చేసిన విద్యావంతులు వారి వారి మార్కుల మెమో జిరాక్స్ కాపీ ఆధార్ కార్డు జిరాక్స్ భారత ఎన్నికల సంఘం జారీ చేసినా గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ దరఖాస్తు ఫారంనకు పారంతో కలిసి పూర్తి చేసిన పత్రాలను కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నం, రాజేష్, రాజు, కుమారస్వామి, సమ్మయ్య, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ పిఒపి పాల్స్ సీలింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని**

*ప్రభాతవార్త- సుబేదారి:*

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కాంగ్రెస్ పార్టీకి వస్తున్నా ఆదరణ చేసి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై హన్మకొండ 50వ డివిజన్ నుండి సుమారు 300 మంది తెలంగాణ పివోపి పల్స్ సీలింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్



పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో హ్రమాజ్, శంషాద్, జాకీర్, కమల్, అహ్మద్, జమాల్, శాకీర్, రెహాన్, శావాజాద్, సూరజ్, ఇర్షాద్, మొహసిన్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అఫ్సర్, కార్పోరేటర్లు మానవ రాంప్రసాద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొ రేటర్ తాడిశెట్టి విద్యా సాగర్, వీరగంటి రవీందర్, బండారి జనార్దన్ గౌడ్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహ మ్మద్ ముస్తాక్, నేహాక్, విష్ణు వర్ధన్‌రెడ్డి, రహీం, చాంద్‌పప్పు, కరీం, సద్దాం, చన్ను, మేదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రకియను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వం ట్రెజరీ ద్వారా ఆర్టీసి కార్మికులకు జీతాలు తక్షణమే ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎస్.బాబు, ఈదునూరి వెంకన్నలు అన్నారు. శనివారం టీఎస్ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ముఖ్య కార్యకర్తల సమావేశం కేంద్ర యూనియన్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసిని వెంటనే ప్రభుత్వంలోకి విలీనం చేసి ప్రభుత్వ ట్రెజరీ ద్వారా ఆర్టీసి కార్మికులకు జీతాలు తక్షణమే ఇవ్వాలని కోరారు. 2017- 2021 రెండు పీఆర్సీలను వెంటనే ఇచ్చి ఆర్టీసి కార్మికుల ఆర్థిక ఇబ్బందులను ఈ తెలంగాణ ప్రభుత్వం తొలగించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి 2013 పీఆర్సీ ఏరియాస్ బాండు డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన నుంచి రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నందుకు ఎంప్లా యిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ స్వాగతి స్తున్నదని, అలాగే ఆర్టీసి కార్మికులకు కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల మాదిరిగా ఆరు డిమాండ్స్‌ను మేని ఫెస్టోలో పెట్టడం జరిగింది కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలుగావస్తున్నా వాటిలో కొన్ని టిని అయినా అమలు చేయకపోవడం పట్ల ఆర్టీసి ఉద్యోగులు నిరాశ నిస్పృహలకు గురై తీవ్ర అసం తృప్తితో తమ విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించి పేరుకుపోయిన సమస్యలను పరిష్క రించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌బాబు. రాష్ట్ర అధ్యక్షులు



చీఫ్‌గెస్ట్ కే.పద్మాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకట్‌గౌడ్, ఈయూ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, డీవై జనరల్ సెక్రటరీ ఎండి అహ్మద్‌అలీ, ఈయూ కోశాధికారి త్రిలోచన, ఈయూ ప్రచార కార్యదర్శి శంకర్, రాష్ట్ర నాయకురాలు మంగ, జ్యోతి, ఈయూ సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, యాదయ్య, రాఘవేంద్ర, జీవీ.రెడ్డి, బాలిరెడ్డి, జీహెచ్‌జడ్ పరిధిలో అన్ని డిపోల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో మనువాద పాలకులను ఓడించాలి

*పర్వతగిరి, జనవరి 20, ప్రభాతవార్త*



దేశంలో బిజెపి మోడి ప్రభుత్వం మనువాద భావజాలాన్ని పెంపొందిస్తూ ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తుందని రెవల్యూ షనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడే వ్యక్తులను శక్తులను నియంతృత్వ దోరణితో తప్పుడు కేసులు పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ గెలవడానికి ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నిస్తున్న బిజెపిని ఓడించడానికి వామపక్ష, లౌకిక సామాజిక శక్తుల తక్షణ కర్తవ్యం అని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి అయోధ్య రామ మందిరం నిర్మాణం పేరుతో దేశ ప్రజల ఓట్లు దండుకొని అధికారుల్లోక్కి రావాలని చూస్తున్న బిజెపి కుట్రకుతంత్రాలను మేధావులు సామాజిక కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు తిప్పికొట్టవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

## కరుణాపురం జాతీయ రహదారులను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ రిజ్వాన్‌బాషా, ప్రజాప్రతినిధులు కరుణాపురం వద్ద హనుమకొండ జాతీయ రహదారుల మ్యాప్‌లను పరిశీలించారు.

## శ్రీరామచంద్రుని శోభాయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి**

*పోచమ్మ మైదాన్, జనవరి20, ప్రభాతవార్త*

కొన్ని శతాబ్దాలుగా ప్రపంచమంతా ఎదురు చూస్తున్న అయోధ్య మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి గోవిందరాజ స్వామి ఉత్సవ మూర్తుల ఆలయం నుంచి గోశాల మీదుగా శోభాయాత్ర జరగనుంది. ఈ మేరకు అర్చకులు శోభాయాత్ర గోడపత్రికను శని వారం ఆవిష్కరించారు. అయోధ్యలో గోవింద రాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో అర్చకులు వరియోగుల లక్ష్మణస్వామి,



వరయోగుల క్రాంతి కుమార్ స్వామి, వరయోగుల కృష్ణమూర్తి స్వామిలతో పాటు స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి ప్రదాత మరిపెల్లి సంజీవరావు ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్రను నిర్వహించడం జరుగు తుంద న్నారు. ఈ సందర్భంగా గోడ పత్రిక ఆవిష్క రించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ శోభాయాత్ర గోవింద రాజ స్వామి ఉత్సవ మూర్తి ఆలయానికి విచ్చే స్తారు. పై కార్యక్రమం తదంతరం గోవింద రాజ స్వామి ఉత్సవ మూర్తుల ఆలయంలో, గోవిందా ద్రి గోశాలలో అఖండ రామజ్యోతి ప్రజ్వలన అఖండ దీపోత్సవం మొదలైన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాపాక ఉపేందర్, బండా శ్రీనివాస్, పూర్ణచంద్ర చౌదరి, బందెల రవి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో మంత్రుల అల్పాహారవిందు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వరంగల్ పర్యటనలో భాగంగా జనగామ జిల్లాకు కాంగ్రెస్‌పార్టీ జన గామ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆహ్వానం మేరకు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అదే విధంగా అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖమంత్రి వర్యులు కొండాసురేఖ లు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నిర్వహించిన అల్పాహార విందు కార్యక్రమానికి శనివారం వారు హాజరయ్యారు. ఈసందర్భంగా మొట్టమొదటిసారిగా జనగామ జిల్లాకు తొలిసారిగా రావడంపట్ల జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్, డీసీపీ సీతారాం, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఇతరనాయకులు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండాసురేఖలకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం కొమ్మూరి ఇంటిలో అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి జనగామలో జరిగే అభివృద్ధి పనులు, సమస్యలను ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్, డీసీపీ సీతారాంలతో కలిసి చర్చించారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగారపు ఇందిర, కాంగ్రెస్ పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్‌యాదవ్, జక్కుల సీనియర్ నాయకులు వేణుమాధవ్ పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేస్తేనే పరిపాలనకు అర్థం

**ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం**

**పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**మంత్రులు పొంగులేటి, పొన్నం, సీతక్క హాజరు**

*పోచమ్మ మైదాన్, జనవరి20, ప్రభాతవార్త*

ప్రజల సమస్యలను తెలుసుకుని తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాల వారీగా



ఉన్నతాధికారుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారని వాటికి నిధులు సమకూర్చడంలో పూర్తిగా విఫల మయ్యారని అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ఇది ప్రజా ప్రభుత్వ మని, హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను తప్పకుండా అమలు చేస్తామ న్నారు. ముఖ్యంగా ప్రజల కోసం అధికారులు పని చేయాలని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి తీసు కెళ్లడంలో ఎటువంటి రాజీ పడవద్దని సూచించారు. ఈ కార్య క్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, ఎమ్మె ల్యేలు, కలెక్టర్లు, కమిషనర్లు, ఉన్నతా ధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన నిర్వహించాలి

*పాలకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరునమోదు చివరి తేదీ సమీపిస్తున్నందున ఓటుహక్కు ఉన్న పట్టభద్రులు మరలా ఓటుహక్కు నూతనంగా చేసుకునే విధంగా కొత్తపట్టభద్రులు ఓటునమోదు చేసుకునే విధంగా మండలంలో, గ్రామంలో సర్పంచ్‌లు అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టభద్రుడికి ఫారం 18 ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రక్షణ వేదిక, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు డా.మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా గిలకత్తుల సోమశేఖర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉద్యోగులు, నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి



డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకరావాలంటున్నారని, పై చదువుల నిమిత్తం పట్టభద్రుల దగ్గర ఉండకపోవచ్చుని, దానికి బదులు వేరే ఏదైనా గుర్తింపుకార్డును పరిగణలోకి తీసుకోవాలని కోరారు. బూత్‌లెవల్ ఆఫీసర్లను గుర్తింపు కార్డులను వెరిఫై చేయడానికి గ్రామాల్లోకి పంపించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జలగం అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, కొడెం సాయిరాం, అరుణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టి రెసిడెన్షియల్‌స్కూల్(బాలుర)లో అడ్మిషన్లు ప్రారంభం

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర) జనగామలో అడ్మిషన్లు ప్రారంభమైనవని పాఠశాల ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 18వ తేదీనుంచి 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024-25విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతిలో మైనార్టీ సీట్లు-60, నాన్‌మైనార్టీ సీట్లు -20, అలాగే 6వ తరగతి మైనార్టీసీట్లు 29, 7వ తరగతిలో 26సీట్లు, 8వ తరగతిలో 14సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను, శుచికరమైన భోజనం, ఇతర సదుపాయాలను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో లేదా టీఎంఆర్ఇఐఎస్ మొబైల్ యాప్ ద్వారా లేదా నేరుగా పాఠవాలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చుని తెలిపారు. ఫిబ్రవరి 6న చివరి తేదీ అని, దరఖాస్తుకు కావాల్సినవి ఆధార్ జిరాక్ కాపీ, రెండు ఫోటోలు, నాన్‌మైనార్టీకి ఇన్కం, కాస్ట్, లోకల్ సర్టిఫికెట్స్ జతపరిచి ఫోన్ నంబర్ రాయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు బాలుర పాఠశాలకు సంబంధించి 7331170853 లేదా 9346677568 సెల్‌నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## జనగామలో ఆర్‌పీఎఫ్ పోలీసుల కవాతు

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో శనివారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) బలగాలతో పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. ఈ కవతు జనగామ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ వద్దనుంచి ప్రారంభమై జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డు నుంచి బతుకమ్మ కుంట వరకు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి తగాదాలు, గొడవలకు పోకూడదని సూచించారు. శాంతియుత వాతావరణం కల్పించడానికి పోలీసుశాఖ కృషిచేస్తుందన్నారు. పోలీసులు కేంద్ర బలగాలు ఎప్పటికీ ప్రజలకు రక్షణ కవచంలా ఉంటాయని తెలిపేందుకే పోలీసుశాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించామన్నారు. డిప్యూటీ కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్‌తోపాటు ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

*పాలకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికిచెందిన గుగులోతు దూలమ్మ ఇటీవల అకస్మాత్తుగా మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం వారి ఇంటికివెళ్లి దూలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులు రాములు, రమేష్‌లను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, మేడారపు సుధాకర్, మాచర్ల పుల్లయ్య, సురేష్‌నాయక్, మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్ధతి వ్యవసాయం మేలు

*తరిగొప్పుల, జనవరి 20 ప్రభాతవార్త :*



రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలని లోడి సాంఘిక సేవాసంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. లోడి సంస్థ డైరెక్టర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం మండలపరిధిలోని కనీలకుంట్ల, వెంకట్‌తండా, మాన్సింగ్‌తండా, బొడ్రాయి తండాలలో లింగాకర్షక బుట్టలు, ఎల్లో ప్లేట్స్ వేపనూనె శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ సంస్థ ఇచ్చేటటువంటి ఎల్లో ప్లేటల్స్ వరిపొలంలో పచ్చదోమ, తెల్ల, నల్లదోమ, చిన్నచిన్న క్రిమికీటకాలను నాశనం చేయడానికి, లింగాకర్షక బుట్టలు చిరుధాన్య పంటలలో ఉండే లద్దెపురుగు, పచ్చరెక్కల పురుగులను నివారించుటకు ఉపయోగపడుతాయని, వేపనూనె వరిపంట, కూరగాయల పంటలు, చిరుధాన్య పంటలలో ఏవిధమైన తెగులు వచ్చినా పంటపై పిచికారి చేసినచో ఫలితం ఉంటుందని వివరిస్తూ రైతులకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, కనకం రవీందర్, భిక్షపతి, తిరుమల, పంచాయతీ కార్యదర్శి నవనీత, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై సీఎం సమావేశం ఏర్పాటుచేయాలి

*పాలకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ హయాంలో పరిష్కరించబడని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఈ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని జనగామ జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎండి.షరీఫ్ కోరారు. 2024సంవత్సరానికి సంబంధించిన డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను గూడూరుకు చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, జిల్లా, మండల కమిటీ బాధ్యులు, సీనియర్ కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల బాధ్యులు పి.కమలాకర్‌రెడ్డి, డి.సూర్యప్రకాష్, ఎం.శ్రీనివాస్, ఎ.శ్రీకాంత్, ఎం.వెంకటేశ్వర్లు, సదానందం, రమేష్, మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులు భరించలేక రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

*రఘునాథపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :*

ఆర్థిక ఇబ్బందులు భరించలేక రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రఘునాథపల్లిలో చోటుచేసుకుంది. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన సిరికొండ నాగభూషణం కుమారుడు సిరికొండ మురళి(35) వృత్తిరిత్యా గోల్డ్‌స్మిత్ కావడంతో కొన్నేళ్లుగా మండలకేంద్రంలో లాస్య బంగారం దుకాణం నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో అతనికి కొంత ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఏం చేయాలో దికుతోచని స్థితిలో అతను వెళ్లిపోయాడని తెలిపారు. శనివారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో ఇంటినుంచి బయలుదేరిన మురళి నేరుగా రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుని వరంగల్ వైపువెళ్లే గుర్తుతెలియని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయాన్నే విధుల్లో ఉన్న రైల్వే కీమెన్ గమనించి స్టేషన్‌మాస్టర్‌కు సమాచారం అందించడంతో వెంటనే ఆయన జీఆర్‌పీ పోలీసులకు విషయం తెలియచేయగా సంఘటన స్థలానికి జీఆర్‌పీ పోలీసులు చేరుకుని మృతుడి వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇందు, కుమార్తె లాస్య, కుమారుడు అర్జున్ ఉన్నారు. దీనిపై జీఆర్‌పీ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

*గార్ల, జనవరి20 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పిఆర్‌టియు మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు సంఘం, ఉపాద్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ఎంఎన్ఓ నంది వీరభద్రం, పాఠశాల ప్రధానోపాద్యాయులు పొట్ల నాగేశ్వరావు, పిఆర్‌టియు జిల్లా బాధ్యులు సురేందర్‌రెడ్డి, నాగేశ్వరావు, పెద్ది పద్మావతి, మండల కార్యదర్శి భూక్య రమేష్ రాథోడ్, మాజి ఎంఈఓ గుడి రాంప్రసాద్, తదితరులున్నారు.

# సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ కేసులు పెట్టవచ్చు

**నర్సంపేట, జనవరి 20,ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ కేసులు పెట్టవచ్చు అని పాలకుర్తి విజయ్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంగం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ శనివారం నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో కోరిన సమాచారం ఇవ్వని అధికారిపై పోలీస్ కేసులు నమోదు చేయవచ్చని వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తర్వాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని ఇస్తున్నారు. ఉద్యోగుల అలా లేదు



అను ముందు అట్టి ఫైళ్లు ఏమయ్యాయి కనబడని ఫైళ్లు పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా లేదా చెయ్యకపోతే ఎందుకు చేయలేదు అంత నిర్లక్ష్యంగా ఎందుకు వివరించారు. ఉద్యోగ బాధ్యతలలో తమ వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నారా లేదా అలా పోలీస్ కంప్లేంట్ ఇవ్వమని అధికారిపై ఆర్డీవో దరఖాస్తుదారుడు కేసులు పెట్టావచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఫైళ్లు పోయిన చర్యలు లేవా అంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు. ఇకపై ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన సోదరి సోదరులారా అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో అట్టి సమాచారం వారి వద్ద లేదని భవంచి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు ఈ విషయం స్వయంగా సమాచార కమీషన్ సమాచార హక్కు చట్టంలో పొందుపరచి ఉంది. ఒకపై ఆర్టీఐ కార్యకర్తలు గుర్తించి సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేవచ్చు అని పాలకుర్తి విజయ్‌కుమార్ ఆదేవన వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే అవగాహన సదస్సు

**-సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ తిరుమల్‌రావు**

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే వినియోగదారుల సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్‌పిడీసీఎల్, సీజీఆర్ఎఫ్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, చీఫ్ జనరల్ మేనేజర్ తిరుమల్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారం అవగాహన సదస్సు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమల్‌రావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్లలో లోపాలను, విద్యుత్ బిల్లుల్లో లోపాలను, ఓల్టేజి హెచ్చుతగ్గులు, క్యాటరింగ్ మార్పిడి కొత్త సర్వీసులను విడుదల చేయకపోవడం, యజమాని పేరు మార్పిడి అంశాలు అధిక లోడు వివాదం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ అంతరాయాలు, ట్రాన్స్ ఫార్మర్ వివాదం లాంటి అంశాలపై వినియోగదారులకు క్షున్నంగా ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించి పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనట్లయితే జాప్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని ఆయన పేర్కొన్నారు. దీంతో సమస్య పరిష్కారం త్వరితగతిన పూర్తవుతుందన్నారు. మండలంలోని కేవలం ఆరుగురు వినియోగదారుల నుండి ఫిర్యాదులు అందడంతో మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలుపడంతో పాటు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ చరణ్‌దాస్, ఈఆర్‌సి నరేందర్, ఎస్ఈ మధుసూధన్‌రావు, ఏస్ఏవో సంజీవరావు, ఈఈ సదానందం, నెక్కొండ, నర్సంపేట రూరల్ అర్బన్ ఏడీఇలు స్థానిక ఏఇ రవళి, విద్యుత్ సిబ్బందితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

**- బాల్యవివాహాలను నిర్మూళించాలి**

**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని డీఈవో వాసంతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను చదువుపించారు. ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. అనంతరం రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. బాల్యవివాహాలను నిర్మూళించాలన్నారు. వయసు నిండని చిన్నపిల్లలకు పెళ్ళిల్లు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. బాలబాలికల పట్ల వివక్షత



చూపవద్దన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని పాఠశాలకు రాని విద్యార్థులకు ఫోన్ చేసి బడికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ శాతం హాజరుకావాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత పెంపొందించేవిధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. తరగతి గదులకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు మహేష్, ఎం.ఎ. అజీజ్, సంధ్యారాణి, జుమ్మిలాల్, వీరభద్రయ్య, జనార్ధన్, రజిని, ఫాతిమా, కరుణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేయిర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సిద్దార్థ విద్యార్థి

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో 9వ తరగతి చదువుతునన మాలోతు తరుణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి శనివారం తెలిపారు. గత నెలలో జిల్లా స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు



జూనియర్ విభాగంతో ఐదు అంశాలను సీనియర్ విభాగంలో ఐదు అంశాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. సీనియర్ విభాగంలో మాలోతు అరుణ్‌కుమార్, గైడ్ టీచర్ దామెర గణేష్ సహాయంతో మేస్ నెట్‌వర్క్ టోపాలజీ అనే ఎక్స్ బీట్‌ను ప్రదర్శించగా రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు గైడ్ టీచర్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, వల్లా వేణు, కృష్ణమోహన్, జగదీశ్వర్, బాలరాజు, వైనాల రాజు, వెంకటేశ్వర్లు, నవీన్, వీరాచారి, పొన్నం రమేష్, ఆరె రాజు, నామాల సృజన పద్మ, కవిత, స్రవంతి, దివ్యజ్యోతి, రోజ, సంధ్య, శైలజ, సునితలతో పాటు పలువురు అభినందించారు.




## ఆకులతండా రేషన్ షాపులో ఆ బియ్యం ఎక్కడివి..

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని ఆకులతండా గ్రామపంచాయతీ 24వ రేషన్ షాపులో నిల్వ ఉన్న సుమారు వంద బస్తాల సన్న బియ్యం ఎక్కడివి అని ఇదే గ్రామానికి చెందిన నర్సంపేట పిఎసిఎస్ డైరెక్టర్ డ్యాగల రవీందర్ ఆరోపించారు. ప్రతి నెల రేషన్ షాపులకు సివిల్ సప్లయ్ నుంచి వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే గ్రామస్తులకు సరఫరా చేస్తుంటారు. కాని ఆకులతండా రేషన్ షాపుకు మాత్రం వంద బస్తాలు, సుమారు 50 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని సంబంధిత డీలర్ క్వింటాకు రూ.1500లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్‌కు తెలుపగా బియ్యంతో తనకు ఎలాంటి సంబందం లేదని చెప్పాడన్నారు. అదేవిధంగా సివిల్ సప్లయ్ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని రవీందర్ వాపోయాడు. ఇట్టి విషయమై ప్రభాతవార్త సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులను తెలుసుకోవడానికి ప్రయత్నించగా వారు ఫోన్లకు స్పందించడం లేదు. ప్రతి నెల ఐదవ తేది లోపు రేషన్ షాపులకు వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే ప్రజలకు సరఫరా చేయాలనే నిబంధన ఉంది. సుమారు 50 క్వింటాళ్ల బియ్యం ఈ షాపులకు ఎలా వచ్చాయని సందేహంగానే ఉంది. ఇట్టి విషయమై సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తండా వాసులు అంటున్నారు.

## విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు

**–జెండర్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి**

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు నిర్వహించడం జరుగుతుందని జెండన్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో బేటిబచావో, బేటిపడావో స్కీమ్‌లో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురిజాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలసభలు, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. బాలికలకు చట్టాల గురించి, హెల్ప్‌లైన్ సెంటర్స్ గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. బాలికలలో నైపుణ్యాలను పెంచేందుకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు హర్షితరెడ్డి, గురిజాల సర్పంచ్ గొడిశాల మమత సదానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాతం, గ్రామ వైద్యులు సహజ, ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ పదవుల కోసం పాకులాడొద్దు

**– టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్**

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**

కొందరు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, మరికొందరు ఉద్యోగులే కానీ మరికొందరు నాయకులు రాజకీయ పదవులు అయిన ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతూ ఉన్నారని రాజకీయ పార్టీలతో సంబందం ఉన్నవారు ఉపాధ్యాయ సంఘాలతో సంబందం ఏమిటని టిపీఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గౌరవ ప్రధమైన వృత్తిని అపవిత్రం చేయవద్దని ఉపాధ్యాయ సంఘాలలో చిచ్చు పెట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫేస్టోలో చెప్పినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ హామీలు అయిన సీపీఎస్ రద్దు, పండిట్, పీటీటి సమస్యలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయులకు నమ్మకం పోతుందని పులి దేవేందర్ ముదిరాజ్ ఒక ప్రకటణలో తెలిపారు.

# ఘనంగా నర్సాపురం పాఠశాల వార్షికోత్సవ సంబురాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయుడు బోళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభకు ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ శివరామకృష్ణ, ఉపసర్పంచ్ రావులపల్లి రవికుమార్, పాఠశాల మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి సూదిరెడ్డి వెంకట రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కే.వీ.కాంతారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సూదిరెడ్డి, నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ పాఠశాలలో సూదిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. సూదిరెడ్డి సోదరుల్లో ఒకరైన వెంకటరమణారెడ్డిని



సన్మానపత్రంతో సత్కరించారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ .. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎస్ఎస్సీ పరీక్షల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిని అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

*భూపాలపల్లి రూరల్, జనవరి 20 ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లాలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పరీక్ష కేంద్రంలో 194 మంది, అలాగే కాటారం పరీక్షా కేంద్రంలో నిర్వహించిన పరీక్షకు 143 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో రాంకుమార్ తెలిపారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్

*టేకుమట్ల, జనవరి 20, ప్రభాతవార్త*



ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులచే ఏర్పడే పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని రామకృష్ణాపూర్(టి) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒనపాకల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలో పాల్గొనే వారి ఓటర్ లిస్టును పాఠశాల ఆవరణలో విడుదల చేయడం జరిగిందని ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 22, 23 తేదీలలో స్వీకరించడం జరుగుతుందని, చివరి జాబితాను ఈ నెల 24న ప్రకటించడం జరుగుతుందని, జనవరి 29న తేదీన ఎస్ఎంసి చైర్మన్ను, వైస్ చైర్మన్ను, ఎన్నుకోవడం జరుగుతుందని ఇట్టి విషయంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కాగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒనపాకల రవీందర్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

**-గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**

*భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శిల్పినగర్కు చెందిన 30 సంవత్సరాల వయస్సు ఉన్న రాసాల శ్రీనివాస్ గత నెల 27వ తేదీ నుండి ఇంట్లో నుండి బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని శ్రీనివాస్ తల్లి రాసాల పద్మ శనివారం స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు యాదవ కులంకు చెందిన వ్యక్తి అని, చామన ఛాయ రంగు కలిగి ఐదున్నర అడుగుల ఎత్తు ఉంటారని వివరించగా పట్టణ ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అదృశ్యమైన వ్యక్తి వివరాలు తెలిసిన వారు పట్టణ సీఐ 8712682105,ఎస్సై 8712682107 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై మధుప్రసాద్ పేర్కొన్నారు.

## టీఎస్యూటీఎఫ్ క్యాలెండర్, స్టిక్కర్ ఆవిష్కరణ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::*

భద్రాచలం పట్టణంలోని ఎంపీ యూపీఎస్ జగదీష్ కాలనీలో గల పాఠశాలలో యూటీఎఫ్ క్యాలెండర్, స్టిక్కర్లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ ఉపాధ్యాయులు అయిన రాజా శ్రీనివాస్ చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, భద్రాచలం మండల అధ్యక్షుడు జే.శ్రీను, అజ్మీర రమేష్, ఆశలత, అనురాధ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం హెచ్.ఎం ఏ.వీ.రామారావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రతి నెల 3వ శనివారం ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని ఆయన విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపారు. ఇంటి దగ్గర చేయాల్సిన హోం వర్క్ గురించి చర్చించి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖిగా



మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా ఉన్న స్కూల్ యాజమాన్య కమిటీ రద్దు చేయబడిందని, కొత్త కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అట్టి ఎన్నిక నోటిఫికేషన్ను హెచ్ఎం విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో 6,7,8 తరగతుల్లో చదువుతున్న తల్లిదండ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికైన సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో, కో.ఆప్షన్ మెంబర్స్ను ఎన్నుకుంటారని ఆయన తల్లిదండ్రులకు తెలిపారు. ఈ ఎన్నిక ఈ నెల 28వ తేదీన ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్అహ్మద్, శ్రీవిద్య, సరిత, ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యనారాయణ, రామకృష్ణ, కోటేశ్వరి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి నియామకం

*చర్ల ప్రభాతవార్త:*



చర్లలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎట్టకేలకు వైద్యాధికారిని ప్రభుత్వం నియమించింది. చర్ల గ్రామానికి చెందిన డాక్టర్ బూరుగడ్డ సాయివర్ధన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.

## వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

*సారపాక ప్రభాతవార్త:*



ఐటీసీ పేపర్ మిల్ ఎస్ఎస్ఎఫ్టీ డిపార్ట్మెంట్లో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న కోటమర్తి శ్రీను ఆరోగ్య పరిస్థితి బాగాలేక విధులకు హాజరు కాకపోవడంతో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్ఎస్ఎఫ్టి డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ మేనేజర్స్, కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర దాతల సహకారంతో సేకరించిన విరాళాలు రూ.35,100 శనివారం వారి స్వగృహం గాంధీనగర్ సారపాక వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, ఉమా, లెనిన్, సాంబ రెడ్డి, నగేష్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శంకరయ్య, నరేష్, వేణు, రమణ, శ్రీనివాస్, రవి, శ్రీను, రామకృష్ణ, పలువురు తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తదానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఒడిస్సా రాష్ట్రం మద్దుకూరుకు చెందిన పొండు రామయ్య అనారోగ్యానికి గురి కావడంతో అక్కడ స్థానికంగా వైద్యం చేయించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో రోగి బంధువులు పాంగి జోసఫ్ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరించారు. అక్కడకు చేరుకున్న వైద్యులు పరీక్షించి అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని చెప్పడంతో జోసఫ్ ఈ ప్రాంతంలో ఎవరూ తెలియకపోవడంతో తనకు తెలిసిన వారి ద్వారా పండుగ రాములును సంప్రదించి విషయం తెలిపారు. ఆయన సహకారంతో మండల పరిధిలోని నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన భగత్సింగ్ బ్లడ్ డొనేషన్ ఆర్గనైజింగ్ గ్రూప్ నిర్వాహకులు పాల సంతోష్రెడ్డికి పండుగ రాములు ఫోన్ చేసి ఏ పాజిటివ్ గ్రూప్ రక్తం కావాలని అడగడంతో వెంటనే స్పందించిన శేఖర్ రోగి వద్దకు వెళ్ళి రక్తదానం చేశారు. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని కాపాడినట్లయిందని బాధితుని బంధువు జోసఫ్ రక్తదానం చేసిన శేఖర్కు రుణపడి ఉంటామని అన్నారు.

# వేసవిలో ప్రతి ఇంటికి మంచినీరు అందించాలి

మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త

రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం హన్మకొండలోని కలెక్టరేట్ కార్యాలయ ఐడిఓసి చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై లెవనెత్తిన సమస్యకు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వివరిస్తూ మున్సిపాలిటిలో 19వేల గృహ సముదాయాలు ఉన్నాయని వీటన్నింటికి త్రాగునీరు అందించేందుకు 4వేల పాత కనెక్షన్‌లతో పాటుగా 14వేల కొత్త కనెక్షన్‌లు ఇవ్వడం జరిగిందని వివరించారు. ఇప్పటికే వేసవిలో నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించామని త్రాగునీరు కొరత రాకుండా ప్రణాళిక బ్ధంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్రాగునీటి పథకాలకు ట్యాంకుల నిర్మాణం చేపట్టామని నీటిసరఫరాను త్వరితగతిన అందించే దిశగా వేగంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంపై సమస్యను తెలియజేస్తూ నూతన కలెక్టరేట్ నిర్మాణంతో తమ గ్రామం కొంత కోల్పోయిందని జాతీయ రహదారితో మరికొంత భాగం కోల్పోయిందని జాతీయ రహదారి నిర్మాణం ఆపివేయాలని సలార్‌తండా ప్రజలు ఆరోపిస్తున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ తెలుపగా సమాదానంగా రోడ్లు భవనాల శాఖ సిఈ మాట్లాడుతూ 2018లో 930జాతీయ రహదారి నిర్మాణంలో టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని అందులో భాగంగా 9.2 కిలోమీటర్ల భూసేకరణ సేకరణ చేపట్టగా 8కిలోమీటర్లు పూర్తికాగా కిలోమీటరు భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందని అందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని సర్వే నిలుపుదల జరిగే జాతీయ రహదారికి ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి అసత్య ప్రచారాలు మానుకోవాలి

మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త



గత మూడు రోజుల నుండి సోషల్ మీడియా ద్వారా, చిన్న పత్రికల ద్వారా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని మల్యాల మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపిటిసి చిమ్నానాయక్‌లు అన్నారు. శనివారం వారు జిల్లాపార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలు లేవన్నారు. ప్రతిపక్ష నాయకులు మానుకోట ఎమ్మెల్యేపై భరత్‌చందర్‌రెడ్డి కన్నెర్ర అని, గడికి తాళం వేసిన కాంగ్రెస్ కార్యకర్తలు అని దృష్ప్రచారాలు చేస్తున్నారని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి నాయకులు హుస్సేన్‌నాయక్‌కు ఎమ్మెల్యే మురళినాయక్‌ను విమర్శించే స్థాయి లేదని ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకోవాలని లేనియెడల తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా భరత్‌చందర్‌రెడ్డి గడి అంటున్నారని అది గడి కాదని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం అని గత 50సంవత్సరాల నుండి పార్టీ కార్యకలాపాలు ఇక్కడి నుండే నిర్వహిస్తున్నామన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకులు వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. మల్యాల కాంగ్రెస్ కార్యకర్తలందరం సమన్వయంతో ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడుతుంటే చూసి ఓర్వలేక ఇలాంటి దృష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో సుందర్‌నాయక్, వాలునాయక్, వెంకన్ననాయక్, మురళినాయక్, పాపిరెడ్డి, శ్రీను, సాయి, హరిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా గోదారంగనాధుల కళ్యాణం



గార్ల, జనవరి20 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవెంకటేశ్వరస్వామి గోదాదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. ధనుర్మాస వ్రతమహోత్సవాలు ముగింపును పురష్కరించుకొని ప్రతియేటా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి ఘనంగా కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. అర్చకులు రామాయణం అచ్యుతానందా స్వామి, రామాస్వామి, యాదగిరి స్వామి, హర్షవర్ధన్ స్వామి,లు శ్రీవేంకటేశ్వరస్వామి, గోదాదేవి అమ్మవారికి వేదమంత్రోత్సరణలతో అభిషేకాలు జరిపించారు. సన్నాయి మేళతాళాల నడుమ వివిధ రకాల పూలు, పూలమాలతో వైభవంగా అలంకరించిన కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు. ఈకళ్యాణ మహోత్సవంలో పర్చూరి కుటుంబరావు కనకమ్మ దంపతులు పీటలమీద కూర్చోని స్వామి, అమ్మవారలకు పట్టువస్త్రాలు, పూలు, పూలమాలలు, పసుపుకుంకుమ, పండ్లు సమర్పించగా అర్చకులు మంత్రోత్సరణాలతో అలంకరించారు. స్వామివారికి, అమ్మవారలకు విక్షేసకపూజ, కంకణదారణ, కన్యాదానం చేసి జిలకర బెల్లం సమర్పించి కళ్యాణతంతు కమనీయంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రాంబాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు టిటిడి ధర్మ ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ దంపతులు, అనుప్రియ, జక్కుల పాండురంగారావు, అడ్డగిరి జనార్ధన్, రామాఆరవు, పుల్లఖండం కవిత, కంఠం లక్ష్మీ, గాయత్రి, రేవతి, రమా, కళావతి, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కొండ కొమురయ్య కుటుంబానికి పిఆర్‌టియు ఆర్థికసహాయం



మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త

ఇటీవల గుండెపోటుతో మరణించిన ఉపాధ్యాయుడు, పిఆర్‌టియు సీనియర్ కార్యకర్త కొండ కొమురయ్య కుటుంబానికి శనివారం పిఆర్‌టియు రాష్ట్రశాఖ అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు సంఘం క్రియాశీల సభ్యత్వ నిధి నుండి రూ.లక్ష రూపాయలను సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో కొమురయ్య సతీమణికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన సభ్యుల కుటుంబానికి సహాయం చేయడమే గాక ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండడం మా బాధ్యత అన్నారు. వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ అందేవిధంగా చూస్తామని హామి ఇచ్చారు. కొమురయ్య మరణం పిఆర్‌టియు సంఘానికి తీరని లోటన్నారు. అనంతరం కొమురయ్య కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రామోజినాయక్, రాష్ట్ర బాధ్యులు టి.మురళిధరస్వామి, హల్యానాయక్, శ్రీధర్‌రెడ్డి, ఈశ్వర్‌కుమార్, జిల్లా బాధ్యులు శంకర్, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆర్థికసాయం

కురవి,జనవరి20,ప్రభాతవార్త

మండలంలోని సుదనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, వీరభద్రస్వామి ధర్మకర్త మండలి సభ్యుడు కన్నెగంటి వెంకటరమణ-పద్మావతి దంపతులు తమ తల్లిదండ్రులు కన్నెగంటి వీరభద్రయ్య-సౌభాగ్యమ్మ, వారి బాబాయి తెలంగాణ సాయుధపోరాట యెధుడు కన్నెగంటి బద్రినారాయణల జ్ఞాపకార్థం ప్రతియెటా పాఠశాలకు రూ.3601 లను తాము జీవించి ఉన్నంతకాలం ఇస్తామని ప్రమాణం చేస్తూ పాఠశాలకు జీవితకాల ఆర్థిక వితరణ పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో పాటు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రదీప్‌కుమార్, విజయ్, అంజద్‌పాషా, సంధ్యారాణి, సురేష్, అంగన్వాడి టీచర్లు జ్యోతి, నాగేంద్ర, పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నేనుసైతం సేవలు ఆదర్శప్రాయం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి20,ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని మహబూబాబాద్ ఎఫ్ఆర్‌వో కె.జోష్నాదేవి అన్నారు. శనివారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో నేనుసైతం సంస్థ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సవ్యంగా కొనసాగుతుందనే వాస్తవంపై ప్రజలలో చైతన్యాన్ని నింపుతూ నేనుసైతం సంస్థ బాధ్యులు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారన్నారు. నేనుసైతం నిర్వర్తిస్తున్న బాధ్యతను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతమ్మకు కొంతైనా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ నిర్వాహకులు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ సుభాని, సలీమ, ఎఫ్ఎస్‌వోలు నవీన్‌కుమార్, రాములు, ఎఫ్‌బివో వీరన్న, రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి గణిత పోటీ పరీక్షలు



మహబూబాబాద్‌రూరల్,జనవరి20,ప్రభాతవార్త

తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఎంఎఫ్ మహబూబాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణిత పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఇంగ్లీష్ మీడియంలో ఈదులపూసపల్లి జెడ్పిహెచ్ పాఠశాల నుండి ప్రథమ బహుమతి ఎల్.నికిత, కంబాలపల్లి పాఠశాల నుండి ద్వితీయబహుమతి ఎ.సాజని, తృతీయ బహుమతి పి.కౌశల్‌లు గెల్చుకోగా తెలుగు మీడియం నుండి జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల నుండి ప్రథమ జి.హారిక, ద్వితీయ జె.స్రవంతి, తృతీయ జి.శ్రావ్యలు గెలుపొందారు. వారికి టిఎంఎఫ్ మండలశాఖ తరుపున నగదు ప్రోత్సహంతో పాటు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రవి, కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్యా, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానవత్వం నిండుగా.. సేవలు మెండుగా

మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త



అయోధ్యలో జరగనున్న రామ ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆద్యాత్మిక సేవాభావం ఫరిడవిల్లుతుందని, మానవ సేవే మాధవ సేవ అని వికాస తరంగిణి జిల్లా కోశాధికారి,ఆర్యవైశ్య మహాసభ రీజియన్ చైర్మన్ కొండ్లె వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆద్యాత్మిక సేవలు తెలియక భక్తి మార్గానికి దూరంగా ఉంటున్న అట్టడుగు వర్గాల్లో ఆద్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తున్న దళితహిందు పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుళ్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి సుగుణలకు నూతన వస్త్రాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల్లో ఆద్యాత్మిక చైతన్యాన్ని నింపి వారిని దైవ కార్యాలకు దగ్గర చేస్తున్న డిహెచ్‌పి సేవలు అభినందనీయమన్నారు. అయోధ్య రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ పిలుపుమేరకు 20రోజులుగా ఊరురా పూజిత అక్షింతల పంపిణీ, శ్రీరామ జాగరణ యాత్ర ద్వారా అనేక సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో ప్రచార నిర్వహణ నిమిత్తం శ్రీరామ ముద్రిత జెండాలు కొండ్లె వీరకుమారి చేతుల మీదుగా అందజేశారు. చిదిరాల సర్వేశ్వర్, పాపారా వు,నాగేంద్ర,ప్రదీప్, మహిపాల్‌రెడ్డి, భాస్కర్, శ్యామ్, యశోద, ఇంద్రజ పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి ఎంపీపీ సుజాత

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత కలిసి తిరుపతి ప్రసాదం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్, ఎస్కే ఖదీర్, ఏనిక రవి, పొడియం అనిల్‌కుమార్, బొబ్బాల నాగేశ్వరరావు, చుంచు ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ఆవరణలో బూర్గంపాడు మండలానికి చెందిన ధనలక్ష్మీ రైస్ మిల్లు యాజమాని పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి నూతన ఫార్చునరన్ వాహనాన్ని స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

అశ్వాపురం,జనవరి20,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంట ప్రభుత్వ పాఠశాలలో నేడు(ఆదివారం)నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని 18సంవత్సరాలు నిండిన యవతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మొండికుంట సర్పంచ్ కమటం నరేష్ తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు ఫారం 6,8లతో అందుబాటులో వుంటారని మార్పులు చేర్పులు సవరణలు చేసుకోవచ్చని తెలిపారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :



ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం సందర్శించి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఈసం కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, శోభన్‌బాబు, ప్రవీన్, ప్రసాద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతంకు సైనికుడిలా పని చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :



ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతంకు సైనికుడిలా పని చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మణుగూరు మండల, పట్టణ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవాలన్నారు. ప్రజలతో మమేకమై గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతంకు కృషి చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ పొత్తుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. రానున్న పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ క్యాడర్ సన్నద్ధం కావాలన్నారు. పార్టీ సభ్యత్వం త్వరగా పూర్తి చేసి గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, లక్ష్మినారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, వై.రాంగోపాల్, గోపిశెట్టి శివయ్య, సర్వర్, మంగి వీరయ్య, ఎడారి రమేష్, పాయం లక్ష్మయ్య, రామారావు, సోందె కుటుంబరావు, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సాఫ్ట్‌బాల్ పోటీలో బంగారు పతకం

ఇనుగుర్తి, జనవరి 20, ప్రభాతవార్త



జనగామలో జరిగిన సౌత్‌జోన్ సీనియర్ జాతీయస్థాయి పోటీలలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినికి బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యం తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ...సాఫ్టబాల్ జాతీయస్థాయి పోటీలో అత్యంత ప్రతిభ కనపర్చి కళాశాలకు చెందిన ఎడ్ల దీపిక బంగారు పతకం సాధించడం కళాశాలకే గర్వకారణం అన్నారు. బంగారు పతకం సాధించిన విద్యార్థిని తనతోపాటు కళాశాల అద్యాపక బృందం శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, కవిత పిడి, పిఈటి మహేశ్వరీ, జిల్లా సాఫ్టబాల్ కోచ్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ఇనుగుర్తి, జనవరి 20, ప్రభాతవార్త



కేసముద్రం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్ లయన్ 20వ రోజు కార్యక్రమంలో బాగంగా కీ.శే గంజి కమలమ్మ,సుదర్శన్‌రెడ్డిల జ్ఞాపకార్థం కుమారుడు గంజి వీరేందర్‌రెడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి ముఖ్య అతిధిగా విచ్చేసి శనివారం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్టు జడిసి శ్రీరాములు, ఫాస్టు ట్రెజరర్ కరుణాకర్, లయన్ మారం సన్‌రెడ్డి, వేములపల్లి శ్రీరాములు, ప్రభాకర్, లయన్ మడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల25న వ్యాసరచన పోటీలు

గార్ల, జనవరి20 ప్రభాతవార్త:

ఈనెల25న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు భారతదేశం ఎన్నికలు సంస్కరణలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని అత్యధికంగా విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మణుగూరు రైల్వేస్టేషన్ అధికారిని కలిసిన బీజేపీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :

మణుగూరు రైల్వే స్టేషన్ అధికారిని మణుగూరు మండల బీజేపీ పార్టీ నాయకులు (రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు) శనివారం కలిసి నామినేటెడ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రైల్వే అభివృద్ధి నామినేటెడ్ సభ్యులు, పట్టణ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అభివృద్ధి పనులను పరిశీలించిన పిసిసిఎఫ్

పులిమడుగు క్యాంపింగ్‌సైట్ ప్రారంభోత్సవం

గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త

గూడూరు అటవీ సబ్‌డివిజన్‌లోని గూడూరు, గంగారం, కొత్తగూడ రేంజిలలో కంపా కార్యక్రమం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పిసిసిఎస్(సిఎంపిఎ) సువర్ణ శనివారం పరిశీలించారు. ఈ మేరకు కంపా నిధులతో చేపట్టిన, చేపడుతున్న ప్లాంటేషన్ పనులను, పలు నిర్మాణ కార్యక్రమాలను ఆమె పరిశీలించి పనుల ప్రగతిపై సమీక్షించారు. ప్రధానంగా కార్లాయి సెక్షన్‌లోని పులిమడుగు వద్ద నూతనంగా నిర్మించిన క్యాంపింగ్‌సైట్‌ను పిసిసిఎస్ ప్రారంభించారు. కొనసాగుతున్న పనులు గురించి స్థానిక అటవీ అధికారులు పిసిసిఎఫ్‌కు వివరించారు. పులిమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోటింగ్ ప్రక్రియను కూడా పిసిసిఎఫ్ పరిశీలించినట్లు తెలిసింది. ఈ సందర్శనలో భద్రాద్రికొత్తగూడెం సిసిఎఫ్



భీమానాయక్, మానుకోట, గూడూరు ఎఫ్‌డిఓలు కృష్ణమాచారి, చంద్రశేఖర్‌రావు, ఎఫ్ఆర్వోలు చలపతి, సురేష్, సువర్చల, డిఆర్‌ఓలు, ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.




# గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు

గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త

తెలంగాణ గణిత ఫోరం (టిఎంఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గణితంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లాస్థాయి టాలెంట్‌టెస్టుకు ఎంపికయ్యారు. ఫోరం మండల అధ్యక్షుడు జి శ్రీనివాస్



సంబంధిత వివరాలు వెల్లడించారు. గణిత టాలెంట్ టెస్టులో ఆంగ్లమాధ్యమంలో గడిల రేవంత్(గూడూరు) ప్రథమ, బి రాకేష్(తీగలవేణి) ద్వితీయ, ముదునూరి ప్రశాంత్ తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. తెలుగు మాధ్యమంలో బానోతు మహేష్(తీగలవేణి) ప్రథమ, బి రాజ్‌కుమార్(ఎపిహెచ్ఎస్ గూడూరు) ద్వితీయ, జాటోతు మహేష్(తీగలవేణి) తృతీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ ఆరుగురు విద్యార్థులు ఈ రెండు విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ టాలెంట్ టెస్టు నిర్వహణలో హెచ్ఎంలతో పాటు ఫోరం ప్రతినిధులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి

గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త



స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కామగాని యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. స్వేరోస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యాదగిరిగౌడ్ తెలిపారు. జిల్లా కార్యవర్గంలో తనతో పాటు ప్రధాన కార్యదర్శిగా నెమ్మితి రమేష్, ఉపాధ్యక్షుడిగా మంకాళి గౌతం, జాయింట్ సెక్రెటరీగా అలువాల మధు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గూడెల్లి అశోక్, కోషాధికారిగా మిడ్డపల్లి సురేందర్‌లను ఎన్నుకున్నట్లు యాదగిరిగౌడ్ తెలిపారు. అక్షరం-ఆరోగ్యం-ఆర్థికం ధ్యేయంగా పని చేస్తున్న స్వేరోస్‌నెట్‌వర్క్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో తమ కార్యకలాపాలు విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించి స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

44 మంది విద్యార్థులు గైర్హాజర్

గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త

గూడూరులో కేంద్రీయ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల కొరకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గూడూరు, ఖానాపురం, నల్లబెల్లి, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 292 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా శనివారం ప్రవేశ పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 248 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్‌గా వ్యవహరించిన హెచ్ఎం బీర భిక్షపతి తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో జిల్లా విద్యాధికారి రామారావు, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఐదు



మండలాల నుండి తమ పిల్లలతో తరలివచ్చిన పేరెంట్స్ పరీక్ష కొనసాగిన రెండు గంటల పాటు పరీక్షా కేంద్రం వద్దనే వేచి ఉండి పరీక్ష ముగిసిన తర్వాత తమ పిల్లలను తీసుకొని వెళ్లారు.

## బాలికల హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓ



గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త

గూడూరులోని జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్‌ను జిల్లా విద్యాధికారి రామారావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థినులను ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు కూడా వార్షిక పరీక్షల పట్ల ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. శుభ్రంగా, రుచిగా విద్యార్థులకు భోజనం అందించాలని వంట కార్మికులను డిఇఓ కోరారు. ఈ సందర్భంలో ఎసిజిఇ శ్రీరాములు, సిఆర్‌పి శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హామ్యతండాకు చెందిన ఇస్లావత్ శ్రీనుతో పాటు నలుగురు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, బంధువులను పిఎసిఎస్ చైర్మన్ వల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల సమీప బంధువైన ఆ గ్రామ సర్పంచ్ బాలునాయక్‌తో వీరు మాట్లాడి ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయమందించారు. అనంతరం గూడూరులో ఇటీవల మృతి చెందిన పూజారి చంద్రయ్యగౌడ్ కుటుంబ సభ్యులను కూడా వీరు శనివారం పరామర్శించారు. చంద్రయ్యగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాకుబ్‌పాషా, నరేందర్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల విద్యాకేంద్రం కార్యాలయంలో ఆధార్ సొసైటి ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూసిఐ రాష్ట్ర బాధ్యులు దనసరి అంజయ్య,మంచ సారయ్య, వట్టం సాయిలు, తోలెం దేవదాస్, ఈసం రాజమ్మ, యాప బ్రమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు ఈసం నర్సింహరావు, సువర్ణపాక సమ్మయ్య, జెజ్జరి శివక్రిష్ణ, మొల్కం వీరస్వామి, ఈసల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇర్ప చంద్రయ్య, వాసం పాపయ్య, ఆలూరి కన్నయ్య, ఆలూరి శంకర్, కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సుభాష్, వాసం కిషెందర్, పెనక వెంకటలక్ష్మి, లక్ష్మన్, పూనెం రామచంద్రర్, కల్తి చంద్రకళ, కల్తి నరేందర్, ఇర్ప క్రిష్ణ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం బాధ్యులు పూనెం సంధీప్‌కుమార్, ఏంపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్

గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు పలు సూచనలు చేసారు. అదే విధంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను తహసిల్దార్ సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి వంట కార్మికులకు పలు సూచనలు చేసారు. ప్రభుత్వ మెనూను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**మొదటి పేజి తరువాయి :**

ఈసందర్భంగా జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి, యశస్విని రెడ్డి తదితరన అంశాలపై మాట్లాడారు. ఈసందర్భంగా నీటిపారుదల వ్యవసాయంలో భాగంగా భూసేకరణ ప్యాకేజీ ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకారం మొత్తం 1900ఎకరాల్లో 700ఎకరాల ప్రాసెస్ పూర్తయ్యి ఒదని, 400ఎకరాలకు





భూసేకరణ వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెండుపడక గదుల ఇళ్ల అర్హుల జాబితాను సిద్ధం చేయా లన్నారు. 929ఇండ్లు మంజూరు కాగా అందులో 308ఇండ్లు అర్హులకు అందించారు. మిగతా 778ఇండ్ల పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పోతన, జఫర్‌గడ్ ఆలయాల అభివృద్ధి పనులకు నిధులు మార్చిలోపు అందిస్తామని మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెండుపడక గదుల ఇండ్లను అర్హులైన వారికి అందించాలన్నారు. దానికి సంబంధించిన గైడ్లెన్స్‌ను త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. సమీక్ష సమా వేశంలో జిల్లా కలెక్టర్లు సిహెచ్.శివలింగయ్య, సిక్తా పట్నాయక్ ప్రావీణ్య తది తరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, వి.సుహాసిని సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాళోజి కళాక్షేత్ర పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**

కాళోజి కళాక్షేత్ర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజి కళాక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే శని వారం సాయంత్రం పరిశీలించారు. కళాక్షేత్రంలో నిర్మిస్తున్న ఆర్ట్ గ్యాలరీ, ఆడిటో రియంను మంత్రు లను పరిశీ లించారు. నిర్మాణ పనులను కూడా ఇతర అధికారులు, మంత్రు లకు వివరించారు. కాళోజి కళాక్షేత్రానికి సంబం ధించిన మ్యాప్‌ను మంత్రులు పరిశీ లించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పను లను త్వరగా పూర్తి చేసేం దుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఈ సంద ర్భంగా మంత్రుల వెంట ప్రభుత్వ విప్ రామ్‌చంద్రా నాయక్,



ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ బాషాషేక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రేని కలెక్టర్ శ్రద్ధాశుక్లా, కూడా అధికారులు అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ద్యేయం

**మొదటి పేజి తరువాయి :**

30వ తేదిన మేడారం వస్తామని అక్కడి ఏర్పాట్లను పరిశీలిస్తామని మేడారంలో జరుగుతున్న జాతర పనులను త్వరి తగతిన పూర్తి చేయడానికి మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు సమన్వ యంగా పని చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగ కూడదని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు నడుచుకోవాలని తమ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్ర మాన్ని విజయ వంతంగా పూర్తి చేసినందుకు అధికా రులకు ప్రభుత్వ పక్షాన మంత్రి అభి నందనలు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ డానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేద లకు ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. పంటల సాగుకు సాగునీరు అందించక పోతే ప్రజలకు ఇబ్బం దులు ఎదురవుతాయని కాబట్టి ఆయా శాఖల అధికారులు సాగు నీరం దించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏపనికైనా అడ్డగోలుగా అంచనా వేయకుండా అధికారులు చూసు కోవాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆసు పత్రులను జిల్లా అధికారులు తనిఖీ చేయాల న్నారు. ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడే అక్కడ పరిస్థితులు తెలుస్తాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే తమ ప్రభుత్వ ద్యేయమని అన్నారు. పాలకులము కాదని తాము ప్రజలకు సేవకులము అన్నారు. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు కావాల్సిన పథకాలను అందించేందుకు కృషి చేస్తా మన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా మంత్రుల దృష్టికి



తీసుకురావాలన్నారు. ఓరుగల్లు నగరంలో ఫ్రూట్స్ మార్కెట్‌తో పాటు కూరగాయల మార్కెట్ అంశాన్ని మంత్రి సురేఖ ప్రస్థావించారు. చాలా వరకు ప్రభుత్వ గురుకులాలకు సొంత భవనాలు లేవని, ఆక్రమణలపై అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోవాలన్నారు. హరిత హారం కార్యక్రమంలో పండ్ల మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, ఆర్‌డ బ్ల్యూఎస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న నియోజ కవర్గాల వారిగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం నీ సమీక్షా సమావేశం కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరగబోయే బడ్జెట్లో కావాల్సిన అంశాలపై ఈ సమావేశము ద్వారా అవగాహన కుగు తుందన్నారు. మేడారం జాతరకు ఏర్పాట్లను పరిశీ లించాలన్నారు. అందుకు మేడారానికి రావాల్సిన మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, సురేఖలను ఆహ్వా నించారు. మేడారం జాతరకు అన్ని జిల్లాల అధికారులు మంత్రులు సహకరించాలని కోరారు. జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు కాబట్టి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయాలని అన్నారు. 25, 28వ తేదిల్లో మేడారం జాతరను సందర్శించాలని మంత్రి సీతక్క కోరారు. అదేవిధంగా జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు చిన్న చిన్న వాగులు, పెద్ద పెద్ద చెరువులు చాలా ఉన్నాయని జిల్లా అభివృద్ధికి నిధులు అధికంగా మంజూరు చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రనాయక్, హుజు రాబాద్, జనగాం, పాలకుర్తి, మహబూ బాబాద్, నర్సంపేట, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, జయశంకర్ భూపాలపల్లి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి, మామిడాల యశస్వినిరెడ్డి, డాక్టర్ మురళీ నాయక్, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్‌నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా, హనుమకొండ, వరంగల్ జనగామ, ములుగు జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య, శివలింగయ్య, ఇలా త్రిపాఠి, భవేష్‌మిశ్రా, ఆద్వేత్‌కుమార్‌సింగ్, జీడబ్ల్యూఎంసి కమీషనర్ రిజ్వాన్‌బాషా, షేక్ ఐటిడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్, ములుగు, మహబూబాబాద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎస్పీలు, శబరీష్, డాక్టర్ సంగ్రామ్‌సింగ్, జి.పాటిల్, కిరణ్‌కారే, అదనపు కలెక్టర్లు, రాధిక గుప్తా, మహేందర్‌జీ, ట్రైని కలెక్టర్‌ర్లు శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నమోదయ ప్రవేశపరీక్ష

*మహబూబాబాద్‌రూరల్,జనవరి20,ప్రభాతవార్త*

జవహర్ నమోదయ ప్రవేశపరీక్ష మహబూబాబాద్‌జిల్లాలో శనివారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు సెంటర్‌లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని పట్టణంలోని బాలికల పాఠశాలలో 264మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 201మంది విద్యార్థులు హాజరయ్యారని 63మంది గైర్హాజరయ్యారన్నారు. అనంతారం మోడల్‌స్కూల్‌లో 248మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 176మంది హాజరయ్యారని 72మంది గైర్హాజరయ్యారన్నారు. మరిపెడలో సెయింట్ అగస్టీన్ పాఠశాలలో 168మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 105మంది హాజరయ్యారని 63మంది గైర్హాజరయ్యారన్నారు. మరిపెడ మోడల్ పాఠశాలలో 190మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 114మంది హాజరయ్యారని 76మంది గైర్హాజరయ్యారన్నారు. గూడూరు బాలుర పాఠశాలలో 248మంది హాజరయ్యారని, 44మంది గైర్హాజరైయ్యారని ఈ పాఠశాలను జిల్లా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎసిజిఈ మందుల శ్రీరాములు ఉన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో నూతన భవనాన్ని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారం భించారు. మండల కేంద్రంలో నూతనంగా రూ.20 లక్షలతో నూతన భవనాన్ని శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునికంగా భవనాలను నిర్మించడంతోనే కాకుండా ఇల్లు లేని వారికి గృహలక్ష్మి కింద ప్రతి ఒక్కరికి ఇల్లు సాంక్షన్ చేపిస్తామని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మరెపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మెకల స్వప్న, వైస్ చైర్మన్ టీ.నగేష్, సొసైటీ బ్యాంకు అధ్యక్షులు రవీందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ కడారి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీడీఓ తూర్పాటి సునీత, ఎమ్మార్వో రంజిత్ సింగ్, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, గోలి రాజేశ్వరరావు, సంతాజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్, పాక రమేష్, గుడేళ్ళి నవీన్ కుమార్, గొర్రె మహేందర్, శనిగరం వెంకటేష్, యువరాజ్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

*రేగొండ, జనవరి 20, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని రేగొండ, పెద్దంపల్లి, రావులపల్లి గ్రామాలలో జరుగుతున్న ఓటరు నమోదు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 1116 జంటలతో సమిష్టి సీతారామకళ్యాణము

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

అయోద్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నేడు ఉదయం 9గంటలకు, ములుగు రోడ్డులో సప్తదములో 1116 జంటలతో సమిష్టి శ్రీసీతారామకళ్యాణము, పట్టణాభిషేకము చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని శివానంద గురు కాల్త ఉరల్ మేనేజింగ్ ట్రస్టీ తరిపురనేని గోపిచందర్ అన్నారు. శనివారం హనుమకొండ లోని ఫ్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశములో ఆయన మాట్లాడుతూ శ్రీరామాచంద్రుడినే ప్రభువుగా తలిచి ప్రజలను రామ రాజ్యములో మాదిరిగా కరువు, కాటకాలు, హింస, పేదరికము, అనారోగ్య బారినపడకుండా, మోసాలకు గురికాకుండా అందరికి సమన్యాయము జరిగేలా పాడి పంటలు ధన ధాన్యవృద్ధి, ఆయుష్షు, దేశ ప్రజలకు ఇవ్వమని సమిష్టిగా ప్రదిదం అని అన్నారు.